## ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు

- సంస్థ చైర్మన్, ఎండీతో కలిసి లహరి ఏసీ స్లీపర్ బస్సులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి



16లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 48



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 28, మార్చి 2023 16 పేజీలు



# ఖాకీల కళ్లకు గంతలు




ఫోర్జరీ సంతకాల కేసుపై ఖమ్మం రూరల్ పోలీసులు పట్టు బిగించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఫిర్యాదు మేరకు తొలి కేసు నమోదు చేశారు. అయితే యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసగించిన ఈ సంచలనాత్మక కేసులో బడా బాబుల గుట్టురట్టు కాకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ఏదులాపురం గ్రామ పంచాయతీ వేదికగా జరిగిన నకిలీ డాక్యుమెంట్ల దందా ద్వారా చెరువు శిఖం భూములతో పాటు కాలువలు కనుమరుగై పోయాయి. ఒక్క నాగరాజు సంతకంతోనే వేయికి పైగా దొంగ రిజిస్ట్రేషన్‌లు జరిగిపోయాయి. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సజీవ ఆధారాలు ఉన్న ఈ కేసులో విచారణ ఒక వ్యక్తికి మాత్రమే పరిమితం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసు నుండి బయటపడేందుకు ఈ వ్యవహారాన్ని మొత్తం ఓ పత్రికా విలేకరికి మాత్రమే ఆపాదించి ఖాకీల కళ్లకు గంతలు కట్టే పనిలో ప్రముఖ రియల్టర్‌లు కొందరు ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..

- సంచలనాత్మక కేసులో సందేహాత్మకంగా విచారణ
- ఫోర్జరీ సంతకాలతో రూరల్‌లో వేయికి పైగా రిజిస్ట్రేషన్‌లు
- ఏదులాపురం చెరువు కబ్జాలోనూ ఇవే సంతకాలు
- నకిలీ అనుమతులతో కాలువలపై వెంచర్లు
- పాపంలో పాలుపంచుకున్న ప్రముఖ రియల్టర్‌లు
- కేసు నుండి బయటపడేందుకు విఫల యత్నాలు

# సబ్ రిజిస్ట్రార్ వెనుక అదృశ్య శక్తి ఎవరు?



- 'వార్త' కథనంపై ఇంటెలిజెన్స్ ఆరా
- మెల్లగా కదులుతున్న డొంక
- విచారణలో తడబడిన అధికారి.?

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 27 – ప్రభాతవార్త: అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ పనితీరు, చేతివాటంపై వార్త పత్రికలో వస్తున్న వరుస కథనాలకు స్పందన లభించింది. వార్త కథనంపై ఇంటిజిలెన్స్ ఆరా ప్రారంభించినట్లు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ బాహాటంగా లంచం తీసుకోవడం, భారీగా ముడుపులు తీసుకొని అక్రమ వెంచర్లకు స్టాంప్ వేస్తున్న ఘటన, అసలు ఇప్పటి వరకు అలాంటి అక్రమాలు ఎన్ని జరిగాయి, అసలు సబ్ రిజిస్ట్రార్ ఇలా చేతివాటం

2 లో..



16లో...

## టీఎస్ ఐపాస్ ద్వారా 13 దరఖాస్తులను ఆమోదించాం

- జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్



## పెండింగ్ మ్యూటేషన్లపై చర్యలు చేపట్టి పరిష్కరించాలి

- కలెక్టర్ వి.పి. గౌతమ్

16లో...

## ఏసీబీకి చిక్కిన కోర్టు కానిస్టేబుల్

కొత్తగూడెం క్రైం, మార్చి 27 – ప్రభాతవార్త: కొత్తగూడెం కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భూక్యా రాంబాబు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. జంపన్న అనే వ్యక్తి వద్ద పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ కొత్తగూడెం బస్టాండ్‌లో కోర్టు కానిస్టేబుల్ భూక్యా రాంబాబు సోమవారం పట్టుబడ్డాడు. 2020లో జంపన్నపై అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కొత్తగూడెం సెషన్ కోర్టులో ట్రైల్‌కి రావడంతో కేసు అనుకూలంగా తీర్పు వచ్చేలా చేస్తానని బాధితుడి వద్ద నుంచి రూ.15 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది. అయితే బాధితుడు గత 20 రోజుల క్రితం ఏసీబీని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. దీంతో డీఎస్పీ సత్యనారాయణ బృందం ఘటనా స్థలంలోనే రాంబాబును అదుపులోకి తీసుకోగా, పరీక్షలు నిర్వహించి రాంబాబు డబ్బులు తీసుకున్నట్లు ధృవీకరించారు.

# ఖాకీల కళ్లకు గంతలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎట్టకేలకు పాపం పండి ఖమ్మం రూరల్ మండలంలో చీటర్ల చిట్టా పోలీసులకు చిక్కింది. నకిలీ డాక్యుమెంట్లకు కేంద్రంగా మారిన రూరల్ మండలంలో గత నాలుగేళ్లుగా ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్‌లో ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీలు విలీనం అయిన సమయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోర్జరీ సంతకాలకు కొందరు రియల్టర్లు తెగబడగా ఆ తర్వాత అసలు కన్నా ఎక్కువగా నకిలీ డాక్యుమెంట్లతోనే రిజిస్ట్రేషన్‌లు జరుగుతూ వచ్చాయి.

ఒకరిద్దరు చీటర్లు చూపిన ఈ దారిలో ప్రముఖ రియల్టర్‌లు కొందరు కూడా పయనించి భారీ అక్రమానికి తెరలేపారు. ఏదులాపురం చెరువు శిఖం భూమిని కబ్జా చేసిన ఓ రియల్టర్ అక్కడ ఏర్పాటు చేసిన వెంచర్‌కు సైతలం ఈ నకిలీ ధృవపత్రంనే ఉపయోగించడం ఇక్కడ జరిగిన అక్రమానికి అద్దం పడుతోంది. గ్రామ పంచాయతీలో అనుమతులతో ఆ కబ్జా ప్రాంతంలో వెలిసిన వెంచర్‌లోని ఇళ్ళకు కూడా ఈ నకిలీ ధృవపత్రంతోనే రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. అంతటితో ఆగకుండా ఏదులాపురం చెరువు నుండి శ్రీరాంనగర్ కాలనీ మీదుగా వెళ్లిన పంట కాలువను కూడా ఓ ప్రభుద్ధుడు కబ్జా చేయగా అక్కడ కూడా వెంచర్లు, ఆ తర్వాత ఇళ్ళు వెలిశాయి. అయితే ఈ వెంచర్‌కు సైతం అప్పటి కార్యదర్శి నాగరాజు పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారు. ఖమ్మం రూరల్ మండల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సాక్షిగా వెయ్యికి పైగా రిజిస్ట్రేషన్‌లు ఈ ఫోర్జరీ సంతకాలతోనే జరగడం సంచలనం రేపుతోంది. అయితే రిజిస్ట్రార్ కార్యాలయం సాక్షిగా సజీవ సాక్ష్యాలనున్నా ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదులు లేకపోవడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు మౌనంగానే ఉండిపోయారు. అయితే ఈ నకిలీ భాగోతం కాస్తా బయటపడటం, ఈ వ్యవహారంలో ఆదివారం తొలి కేసు కూడా నమోదు కావడం హర్షణీయమే అయినప్పటికీ ఇంతటి సంచలనాత్మక కేసులో పోలీసుల విచారణపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫోర్జరీ సంతకాల వ్యవహారంలో ప్రముఖ రియల్టర్‌ల పాత్ర అధికారులకు, ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే అయినా ఈ కేసులో కేవలం ఒక పత్రిక విలేకరిని మాత్రమే అదుపులోకి తీసుకోవడం ఈ అనుమానాలకు తావిస్తోంది. అయితే యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూములకే ఎసరు పెట్టిన బడా బాబులు ఖమ్మం రూరల్‌లో ఉండగా ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ కేసును పక్కదారి పటించే ప్రయత్నాల్లో ప్రముఖ రియల్టర్‌లు కొందరు ఉన్నట్లు తెలుస్తోంది. ఏదులాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పేరుతో డాక్యుమెంట్లు సృష్టించడం వెయ్యికి పైగా రిజిస్ట్రేషన్‌లు జరగడం జగ మెరిగిన సత్యమే అయినా సదరు నాగరాజు కేవలం ఒకరిపైనే ఫిర్యాదు చేయడం వెనుక ఈ కేసుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. భవిష్యత్‌లో తమ పేర్లు బయటకు రాకుండా తమ పాపాలన్నింటికీ ఒకే వ్యక్తిని బలి చేయడం ద్వారా ఈ కేసు నుండి బయట పడే యత్నంలో ఈ వ్యవహారంలోని పాత్రదారులు పోలీసుల కళ్ళకు గంతలు కడుతున్నట్లు తేటతెల్లమైపోయింది. అయితే సదరు చీటర్ల ఆటలకు పోలీసులు ఎలా చెక్ పెడతారో వేచి చూడాల్సి ఉంది.

## సబ్ రిజిస్ట్రార్ వెనుక అదృశ్య శక్తి ఎవరు.?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శించడం వెనుక ఎవరి హస్తం ఉందనే కోణంలో ఇంటిలిజెన్స్ వర్గాలు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు సదరు సబ్ రిజిస్ట్రార్‌ను ఇంటిలిజెన్స్ అధికారులు విచారించిన సమయంలో అసలు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తడబడినట్లు తెలుస్తోంది. ఏ తప్పు చేయకపోతే సదరు అధికారి ఎందుకు తడబడతారు... విచారణలో జరిగిన వాస్తవాలు చెప్పక ఎందుకు దాట వేస్తున్నారు, అసలు అధికారి తీసుకుంటున్న లంచంలో ఎవరెవరికి ఎంతెంత వాటాలు వెళ్తున్నాయా కోణంలో దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తున్నట్లు అవగతమవుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అసలు ఏం జరుగుతోంది, ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా రిజిస్ట్రేషన్లు చేయడం, వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్లు, 1/70 యాక్టులో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు ఎలా చేస్తారనే విషయంపై కూడా దర్యాప్తును ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. 2016లో అప్పటి ఆర్డీవో పాల్వంచలో కొన్ని సర్వే నంబర్లకు రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఆదేశాలు జారీ చేసినా సదరు అధికారి వాటిని పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్లు చేయడం ఏంటని ఇంటిలిజెన్స్ అధికారులు ప్రశ్నిస్తే సదరు అధికారి సమాధానం చెప్పకపోవడం కొసమెరుపు. ఏది ఏమైనా ఇంటిలిజెన్స్ విచారణలోనైనా అసలు దోషులు బయటపడతారా...లేక హైలెవల్‌లో పలుకుబడిని ఉపయోగించి విచారణలో నిజాలు నిగ్గు తేలకుండా చేస్తారా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## 43 ఏళ్ల తర్వాత సొంతూరు చేరిన..మావోయిస్టు అగ్రనేత సత్యంరెడ్డి

మిర్యాలగూడ రూరల్, వ27

అజ్ఞాతం వీడి..అయిన వాళ్లని కలుసుకొని..గ్రామంలో ఆత్మీయులు, బంధువులు, కుటుంబ సభ్యులతో ఊరి చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ 43 ఏళ్ల తర్వాత సొంతూరు చేరుకున్న మావోయిస్టు అగ్ర నేత గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న.ఉన్నత చదువులు చదువుకొని, కన్న తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి ఏదో చేస్తాడని భావించి తల్లిదండ్రులు చదువుల కొరకు పట్నం పంపిస్తే తెలిసి తెలియని వయసులో, నవ సమాజ స్థాపన స్థాపిస్తామంటూ నాటి రాడికల్స్‌తో ఏర్పడిన పరిచయం పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరేలా చేశాయి. అక్కడ నాయకుల ప్రసంగాలు, ఆట, పాటలకు ఆకర్షితులై జన్మనిచ్చిన తల్లిదండ్రులను, ఉన్న ఊరిని విడిచి అటు నుండి అటే అన్నలతో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లిన మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న మావోయిస్టు ఉద్యమంలో చురుకుగా, క్రియాశీలకంగా పాల్గొని, అంచెలంచెలుగా ఎదిగి, పార్టీ దండకారణ్య కమిటి విస్తరణలో ప్రధాన భూమిక పోషించి కేంద్ర కమిటి సభ్యుడిగా బాధ్యత నిర్వహిస్తున్న అయనపై ఉద్యమ సమయంలో పలు రాష్ట్రాల్లో మోపిన కేసుల కొట్టివేత అనంతరం 17ఏళ్ల తర్వాత చత్తీస్‌గడ్ రాష్ట్రం రాయపూర్ జైలు నుండి విడుదలయ్యారు. దీర్ఘకాలం జైలు జీవితం గడిపిన అయన తన సోదరిడి సహకారంతో 43 ఏళ్ల తర్వాత అదివారం సొంతూరుకు చేరుకున్నారు. అయనను చూసిన కుటుంబ సభ్యులు అనందభాష్పాలతో అక్కున చేరుకున్నారు. ఈ సందర్భంగా అయన కుటుంబ సభ్యులు, స్నేహితులతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారితో కలిసి గ్రామం అంతా కలియతిరిగారు. ఎప్పుడో చిన్నప్పుడు ఊరు వదిలి వెళ్లిన సత్యంరెడ్డిని గ్రామస్తులు, స్నేహితులు పోల్చుకోకపోవడంతో చిన్ననాటి విషయాలను గుర్తు చేస్తూ వారితో కలిసి పోయారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సమయంలో పీపుల్స్‌వార్‌ను నిషేదించి, నిర్బంధాలు పెరగడంలో కన్నతల్లిదండ్రులు మరణించిన వారిని కడసారి చూసుకునే అదృష్టం లేకపోయింది. ఉద్యమ సమయం లో సహాచర దళసభ్యురాలును వివాహామాడిన అయన అమె మృతి చెందడంలో మరో పెళ్లి చేసుకున్నాడు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1980లో ఉన్నత చదువులకు హైద్రాబాద్ వెళ్లిన తాను రాడికల్స్ విద్యార్థి విభాగంలో చేరి అనంతరం పీపుల్స్‌వార్ పార్టీలో చేరి ఉద్యమ సమయంలో పలు నిర్భందాలను ఎదుర్కొని అనేక సంఘటనలో పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల నుండి పలుమార్లు తప్పించుకున్నట్లు తెలిపారు. కేంద్రకమిటి నాయకులు నల్ల అదిరెడ్డికి కుడిభుజంగా వ్యవహరించిన తాను పలు ఎన్‌కౌంటర్ల నుండి తప్పించుకొని 2006లో జైలుకు వెళ్లినట్లు తెలిపారు. పలు రాష్ట్రాల్లో తనపై మోసిన వివిధ కేసుల విచారణ అనంతరం వాటిని దశలవారీగా కొట్టివేయడంతో జైలు నుండి విడుదలైనట్లు తెలిపారు. తన శేషజీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఉంటానని, జనజీవన స్రవంతిలో కొనసాగుతానని, మావోయిస్టు పార్టీలకు వెళ్లేది లేదన్నారు.



## చిరు ధాన్యాలలో పోషక విలువలు పుష్కలం

అశ్వాపురం,మార్చి27,ప్రభాతవార్త.



చిరు ధాన్యాలలో పోషక విలువలు పుష్కలంగా వున్నందున గర్భిణీలు,బాలింతలు చిరుధాన్యాలకు అధిక ప్రాముఖ్యత నివ్వాలని బూర్గంపాడు ఐసీడీఎస్ సీడీపీఓ సీతారాములు తెలిపారు.పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం మిట్టగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు ఏర్పాటుచేసిన చిరుధాన్యాలపై అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలతో రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చని తెలిపారు.అనంతరం గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ,ఉపసర్పంచ్ లక్ష్మణ్,వార్డుసభ్యురాలు గీత,సూపర్‌వైజర్ సక్కుబాయి,అంగన్‌వాడీ టీచర్లు నాగమణి,వేణి, సునీత, బేబీ, చుక్కమ్మ, కోటేశ్వరి, ప్రైమరీ స్కూల్ టీచర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

అశ్వాపురం,మార్చి27,ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 15500రూపాయల చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు తుమ్మలచెరువు పంచాయతీలోని భీమవరం గ్రామానికిచెందిన సపన సమ్మక్కకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి,ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్,మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ,తుమ్మలచెరువు గ్రామశాఖ అధ్యక్షుడు వంకా పంతులు,అశ్వాపురం గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి కిరణ్,ఎం.డి జావెద్,కరకపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలను కుట్రలను తిప్పికొట్టాల్సిన భాధ్యత కార్యకర్తలదే

అనంతగిరి, మార్చి 27 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నిర్వహించిన అనంతగిరి మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన భాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా మారాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 20 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, యాకోబ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, ఈదుల కృష్ణయ్య, విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచ్ లీలావతి బాబూరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ ఛైర్మన్లు, బిఆర్ఎస్ మండల నాయకులు., అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తెగిపడి 15ఎకరాల జమాయిల్ తోట దగ్ధం

<u>కామేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):</u> విద్యుత్ తీగలు తెగిపడి 15ఎకరాల జమాయిల్ తోట దగ్ధం కావడంతో సుమారు రూ.15లక్షల మేర నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు బాధిత రైతుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. సర్వే నెంబర్ 113లో ఉన్న రైతులు కొనకంచి రామారావు, మోతుకూరి రమాదేవి, తాటిపల్లి జయమ్మకు చెందిన 15ఎకరాల జమాయిల్ తోటపై విద్యుత్ తీగలు తెగిపడటంతో పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రూ.15లక్షల మేర నష్టం వాటిల్లడంతో బాధిత రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని దీనంగా మొరపెట్టుకుంటున్నారు. జామాయిల్



తోట పై భాగంలో ఉన్న విద్యుత్ తీగలు తెగిపడి దగ్ధమౌతున్నట్లు సమాచారం అందుకున్న ఇల్లందు అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ఇక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. కాగా సంఘటన స్థలాన్ని ఊటుకూరు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొనకంచి శంకర్‌రావు సందర్శించి అతి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు తెగిపడి 15ఎకరాల తోట దగ్ధం కావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ కో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. బాధ్యులైన వారిపై చర్యలు



తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ పంపిణీ

<u>సత్తుపల్లి, మార్చి 27, (ప్రభాతవార్త):</u> పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ హైస్కూల్‌లో పదవతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు 'యువసేన సేవా సమితి' ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లను కౌన్సిలర్ షేక్ చాంద్ పాషా సోమవారం వితరణ చేశారు. అనంతరం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు మాట్లాడుతూ యువసేన సమితి చేస్తున్న ప్రతికార్యక్రమానికి మాకు చేయూతనిస్తున్నారని, కరోనా సమయంలో కూడా ఆయన వంతు సేవలందించారని ఈ సందర్భంగా చాంద్ పాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం కౌన్సిలర్ చాంద్‌పాషా మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకొని భవిష్యత్‌లో పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సరోజిని, తడికమళ్ల ప్రకాష్‌రావు, మదీనీ పాషా, జిన్ని, యువసేన సభ్యులు ప్రిన్స్, ప్రవీణ్, మదన్

## సర్పంచ్ రాందాస్, కార్యదర్శి అనిల్‌కుమార్ కు ఘన సన్మానం

<u>కామేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త):</u> కామేపల్లి పంచాయితీ సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌లను సోమవారం శాలువాకప్పి పంచాయితీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు. జాతీయ స్థాయిలో 7అవార్డులను కామేపల్లి గ్రామ పంచాయితీ కైవసం చేసుకొని మండలంలోనే ఆదర్శంగా నిలవడంతో వారిని సన్మానించి సేవలను కొనియాడారు. మరీంతగా సేవలందించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి పంచాయితీ అభివృద్ధి ప్రగతి రేఖలను వెలుగెత్తి చాటి చెప్పాలని మండల రైతు సమన్వయ సమతి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మణ్‌రావు, గ్రామ పెద్దలు కొర్ర రాములు, పంచాయితీ సిబ్బంది శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్ కోరారు. తమ కృషితో పాటు అందరి సహకారంతోనే రికార్డు స్థాయిలో కామేపల్లి పంచాయితీ జాతీయ స్థాయిలో 7అవార్డులను సొంతం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తమకు సహకరించిన పంచాయితీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, ప్రజలు, గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు,



అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ, ఈజీఎస్, వైద్య సిబ్బందికి సర్పంచ్ రాందాస్‌నాయక్, కార్యదర్శి అనిల్‌కుమార్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల శ్రేయస్సు సొసైటీ లక్ష్యం

<u>తుంగతుర్తి, మార్చి 27, (ప్రభాతవార్త):</u> రైతుల శ్రేయస్ కోసమే రైతు సేవా సహకారం సంఘం సొసైటీ పనిచేస్తుందని ఉమ్మడి జిల్ల డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. గడిచిన ఆరు నెలలో సొసైటీ రైతులకు అవసంమైన యూరియా అందుబాటులో ఉంచామని తెలిపారు. తమ సొసైటీ అద్దె భవనంలో నడుస్తుందని మునుముందు సొంత స్థలాన్ని సేకరించి భవనం నిర్మించేందుకు తన వంతు



కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెమ్ శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, మహేస్, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సత్యాగ్రహ సంకల్ప దీక్ష

<u>ఆలేరు, మార్చి 27, (ప్రభాతవార్త):</u> కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటరీయట్ హనర్హత వేటు వేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం యాదాద్రి జిల్లా అద్యక్షులు కుంబం అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఒక్కరోజు సత్యాగ్రహ సంకల్ప దీక్షలో పాల్గొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అనారోగ్యంతో నర్వనేని సూరమ్మ మృతి





<u>కల్లూరు, మార్చి 27, (ప్రభాతవార్త</u> మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన పోచారం సొసైటి అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య, చిన్న అంజయ్యల మాతృమూర్తి నర్వనేని సూరమ్మ (93) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు చరవాణి ద్వారా ఘన నివాళులర్పించారు. సూరమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పోచవరం సొసైటి అధ్యక్షులుగా నర్వనేని పెద్ద అంజయ్య ఎన్నికయ్యారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీ నేతలు చరవాణి ద్వారా నివాళులర్పించారు.

### ఎమ్మెల్యేకు, డిసిఎంఎస్ చైర్మన్‌కు సన్మానం



<u>తల్లాడ, మార్చి 27, (ప్రభాతవార్త</u> మండల పరిధిలోని నారయ్య బంజర్ గ్రామంలో నూతన వధూవరులను దీవించడానికి వెళ్ళిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటలాల్, కేతినేని చలపతి, దిరిశాల దాసూరావు, మువ్వా మురళీధరరావు, శీలం కోటారెడ్డి, తూము వీరభద్రరావు, జీవీఆర్, చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### దొంగతనం కేసులో వ్యక్తికి మూడు నెలల జైలు శిక్ష

<u>అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):</u> సెల్‌ఫోన్ దొంగతనం కేసులో మండలానికి చెందిన ఓ వ్యక్తికి కొత్తగూడెం కోర్టులో 3నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. మండలానికి చెందిన వంగ చైతన్యకు చెందిన సెల్‌ఫోన్‌ను చీకట్ల సతీష్ అలియాస్ పాండు అనే వ్యక్తి 2021లో సెల్‌ఫోన్ దొంగతనం చేయగా కేసు నమోదు కాబడింది. కాగా సోమవారం జరిగిన విచారణలో మెజిస్ట్రేట్ దీప నిందితుడికి 3నెలల జైలు శిక్ష, రూ.200ల జరీమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

### ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



<u>నూతనకల్, మార్చి 27, (ప్రభాతవార్త):</u> ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతా రాజాంజనేయ స్వామి విగ్రహ ద్వజ స్తంబం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందింప చేసుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.




# 10వ తరగతి విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఆర్సీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం,ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధులపై సంబంధిత ప్రిన్సిపాల్‌లు పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారు పరీకలు సులభంగా రాసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని గిరిజన సంకేమ శాఖ గురుకులం హైదరాబాద్ కార్యాలయం నుండి సంబంధిత అధికారులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆర్‌సిఓ, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌లకు జూమ్ మీటింగ్ ద్వారా ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు నుండి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశానుసారం సంబంధిత ఆర్సిఓలకు, ప్రిన్సిపాల్‌లకు పాఠశాలల వారీగా సమీకిస్తూ వచ్చే నెల 3వ తేదీ నుండి 10వ తరగతి పరీకలు ప్రారంభమవుతున్నందున విద్యార్ధులకు సంబంధిత పరీక్ష సెంటర్లకు సకాలంలో చెరుకునే విధంగా రవాణా సౌకర్యం కల్పించాలని, వారి వెంట ప్రత్యేకమైన అధికారిని పంపించాలని,



పరీకలు కాగానే వారిని సురకితంగా సంబంధిత పాఠశాలలకు చేరే విధంగా చూడాలని, అదేవిధంగా వారికి పరీక్ష హాలులో మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, సిద్ధంగా ఉంచాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఉండే విధంగా చూసుకోవాలని, విద్యార్ధులు ఎటువంటి భయాలు మనసులో పెట్టుకోకుండా పరీక్షలు సులభంగా రాసే విధంగా చూసూ బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు చూసుకోవాలని అన్నారు. అలాగే స్పెషల్ ఎంసెట్ క్యాంపు నిర్వహించడానికి ఇప్పటి నుండే పాఠశాలల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని సంబంధిత ప్రిన్సిపాల్‌లు విద్యార్ధుల యొక్క జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం 5వ తరగతిలో ప్రవేశానికి వచ్చే నెల 23వ తేదీ ఎంట్రన్స్ నిర్వహించే పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలనని పరీక్షా కేంద్రాలలో అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి పిల్లలు ఎంట్రన్స్ బాగా రాసే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక కార్చాచరణ రూపొందించుకొని విద్యార్ధులను సంసిద్ధం చేయాలని అన్నారు. అనంతరం ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలకు విద్యార్ధులను చేరవేయడానికి సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని, పిల్లలకు పరీక్ష కేంద్రాలకు తరలించడానికి బస్సులు, ఆటో రిక్షాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల వెంట ప్రత్యేక బాధ్యత గల అధికారిని పంపుతూ పరీక్షా కేంద్రంలో అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని, వచ్చే నెలలో జరిగే 5వ తరగతి ఎంట్రన్స్ టెస్ట్‌కు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కేంద్రాలను గుర్తించామని ఆయన తెలిపారు.

## రామయ్య సేవలో దేవనాథ రామానుజ జీయర్‌స్వామి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని సోమవారం శ్రీశ్రీశ్రీదేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా చిన్నదేవనాథ రామానుజ జీయర్‌స్వామి దేవస్థాన అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి దేవస్థా నంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 10వ తరగతి విద్యార్థినీలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ ప్రాంగణంలో ఆవరణంలో గల కస్తూర్బా పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థినిలందరికి సరిగా పెన్నులు, ప్యాడ్‌లు లేవన్న విషయం తెలుసుకున్న గ్రీన్ భద్రాద్రి సభ్యులు బత్తుల సాంబయ్య సోమవారం విద్యార్ధులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసినట్లు గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు,కోశాధికారి శ్రీరంగం సంపత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 10వ తరగతి చదువుతున్న 47 మంది విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పరీక్షలు బాగా రాసి డివిజన్ ఫస్ట్ ర్యాంకు వచ్చిన వారికి రూ.5వేలు ప్రోత్సహక నగదును



అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంకా ఏమైనా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్.ఎం.లీలా, అధ్యాపకులు నాగలక్ష్మి, పార్వతి, స్వరూపారాణి, పూర్ణభాయ్, శరణ్య, సౌజన్య పాల్గొన్నారు.

## నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామంకు చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని సరస్వతి శిశుమందిర్ బూర్గంపహాడ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా పాఠశాలకు రూ.3080 విలువ గల రెండు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ పాఠశాల సుమారు 14 సంవత్సరముల క్రితం స్థానికంగా ఉన్న దాతల సహాయ సహకారములతో సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ విద్యార్ధులకు నామమాత్రపు ఫీజులు తీసుకుంటూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. వారి పాఠశాలలోని విద్యార్ధుల తరగతి గదులలో సీలింగ్ ఫ్యాన్లు పనిచేయక విద్యార్ధులు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారని నేస్తం ట్రస్ట్‌ని సంప్రదించగా వారి కోరిక మేరకు సోమవారం వారి వద్దకు వెళ్లి రెండు సీలింగ్ ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకటరాజేష్, సభ్యులు సంకా సురేష్, బత్తుల రామకొండారెడ్డి, పేరం రామిరెడ్డి, ఆవుల నాగార్జున, బిజ్జం వెంకటరామిరెడ్డి, భద్రాద్రి బ్లడ్ గ్రూప్ అర్గానైజర్ పాలెం సంతోష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలు భద్రాద్రిలోకి రావద్దు

**-సీ.ఐ నాగరాజురెడ్డి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 29,30,31 జరిగే బ్రహ్మోత్సవాలలోని అతిముఖ్యమైన ఘట్టాలు శ్రీరామనవమి, మహాపుష్కరపట్టాభిషేకం కార్యక్రమాలను వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు .. కావున భద్రాచలం పట్టణంలోని అతిభారీ వాహనాలకు ప్రవేశం లేదని పట్టణ సీ.ఐ నాగరాజు రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరం అయితే తప్ప పట్టణంలోకి రావద్దని, అదేవిధంగా ట్రాఫిక్‌పై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు మరింత ఆంక్షలు విధించే అవకాశం ఉందని తెలిపారు.

## నేటి నుండి రెడ్డిపాలెంలో రామయ్య బ్రహ్మోత్సవాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెంలో గల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో నేడు అనగా మంగళవారం నుండి ఈ నెల 31వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అవుతాయని దేవాలయ కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే విధంగా ఈ బ్రహ్మోత్సవాలను వీక్షించడానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9949683601,9866470282 నెంబర్‌లను సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

## మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల నందు యోగా దినోత్సవం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని మదర్‌థెరిస్సా డిగ్రీ కళాశాల నందు సోమవారం ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధులను ఉద్ధేశించి వక్తలు నిజజీవితంలో మానసిక ఒత్తిడినఇ తగ్గించడానికి , ఏకనరగతనడ పఎంపొందించుకోవడానికి యోగ ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తోటమళ్ళ వెంకటరమణ, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపకబృందం, ధ్యానోత్సవ సభ్యులు సీతామహాలక్ష్మి, సుశీల, నిర్మల,సాయిదీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.డీ.వో కార్యాలయంపై పడిన భారీ వృక్షం

**-పాక్షికంగా దెబ్బతిన్న కార్యాలయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



ఇటీవల కురిసిన వర్షాలు గాలిదుమారానికి దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న భారీ వృక్షం కార్యాలయంపై పడింది. దీంతో కార్యాలయం పాక్షికంగా దెబ్బతిన్నది. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెట్లు వేర్లు బాగా తడిసి వృక్షం వంగిపోవడంతో కార్యాలయంపై పడింది. ఈ కార్యాలయ సిబ్బంది తాత్కాలికంగా వృక్షం యొక్క కొమ్మలను తొలగించే ప్రయత్నం చేశారు.

## ఘనంగా పర్ణశాలలో గరుఢాధివాసం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

శ్రీరామనవమిని పురస్కరించుకుని మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద గరుడాధివాసం కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం గరుఢ పఠ లేఖనం, స్వామి వారి తిరువీధి సేవ, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వైన తేద హోమాన్ని పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ శేఖర్, ప్రసాద్, రాము, శివ, పలువురు వేద పండితులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంలో దేశానికే తెలంగాణ అదర్శం

-రామచంద్రాపురంలో 'పల్లెపల్లెకు బిఆర్ఎస్' ప్రారంభించిన లింగాల-రూ.35లక్షలతో సిసిరోడ్ పనులకు భూమిపూజలు



మధిర,మార్చి27ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రబాగాన నిలుస్తున్నదని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గంలో పల్లెపల్లెకు బిఆర్ఎస్-గడగడపకు సంక్షేమం పేరుతో చేపట్టిన పాదయాత్రకార్యక్రమాన్ని మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు ఆయన నెమలి దేవస్థానంలో ప్రత్యేకపూజలను నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళిన ఆయన రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ప్రజాసంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలుతీరుపై వివరించిన ఆయన గ్రామంలో ప్రజలను పథకాల అమలుపై సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం రూ.20లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్డు పనులకు సర్పంచ్ మార్తానర్సింహారావుతో కలిసి ఆయన భూమిపూజ చేసారు. అలాగే మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో సాయంత్రం పర్యటించిన ఆయన గ్రామంలో రూ.15లక్షలతో చేపట్టనున్న సిసిరోడ్డు పనులకు సర్పంచ్ బొగ్గులపద్మావతివీరారెడ్డితో కలిసి భూమిపూజ చేసారు. ఆయా కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలోని సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ గ్రామాలలో పల్లె ప్రగతిని చేపట్టి పట్టణాలతో పోటీగా పల్లెలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. గ్రామాలలో డంపింగ్‌యార్డ్‌లు, వైకుంఠ ధామాలు,పల్లెప్రకృతి వనాలు, రైతువేధికలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.రైతుసంక్షేమం దిశగా 24గం.విద్యుత్‌తో పాటు రైతుబంధు,బీమా అందిస్తున్నామని, సిఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి,కెసిఆర్ కిట్‌లతో పాటు పలు సంక్షేమపథకాలను అమలుచేసి ప్రతి గడపకు ఏదో ఒక విధంగా సంక్షేమఫలాలను అందిస్తున్న ఘనత కలిగి ప్రజల్లో ఆదరణను పొందుతున్నదన్నారు. 8ఏళ్ళకాలంలో తెలంగాణను బంగారుతెలంగాణాగా మార్చే బృహత్తర కార్యక్రమంలో బాగంగా జరుగుతున్న కార్యక్రమాలు పల్లెలు,పట్టణాల రూపురేఖలను మార్చాయన్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ చావావేణు,,మండలపార్టీ కార్యదర్శి బొగ్గులభాస్కర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వల్లపోతువెంకటేశ్వరరావు,నాయకులు చిత్తారునాగేశ్వరరావు,కూననరేందర్‌రెడ్డి,తాళ్ళూరి హరీష్,వేమిరెడ్డిపెదనాగిరెడ్డి,పంతంగిరాంబాబు, వంగవీడు గ్రామానికి చెందిన అమిరినేనివెంకటేశ్వరరావు,మాజీ జడ్పీటిసి మూడ్‌ప్రియాంక, బండివెంకటేశ్వర్లు, దర్శిమురళి,వస్రునాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇంటింటికి సీపీఐ: భాగం



బోనకల్, మార్చి 27, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజాసమస్యల పరిష్కారంకై పోరాట రూపకల్పన చేయడానికై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 22వ తేది వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్లు ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్ఆర్‌కె కాంప్లెక్స్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అధ్యక్షతన సిపీఐ మధిర నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భాగం మాట్లాడుతూ... ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతిసేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, అందుకు రాహుల్‌గాంధీ వ్యవహారించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలోని అవినీతిని ప్రశ్నిస్తూ, నిజాలను మాట్లాడేవారిపై కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఊసిగోలిపి దాడులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ అంబానీ, ఆదానీల ఆస్తులను పెంచడానికి మోడీ పనిచేస్తున్నట్లు అనిపిస్తుందని, రూ. వందల కోట్లు ఉన్న ఆదానీ అనతికాలంలోనే రూ. లక్షల కోట్లకు ఎగబాకటమే ఇందుకు అద్దం పడుతుందన్నారు. లాబాల్లో ఉన్న ప్రభుత్వ సంపదలను నష్టాలను చూపి కార్పోరేట్ కంపెనీలకు కారుచౌకగా అమ్మకాలు చేస్తున్నారన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులను రక్షించడానికి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సత్తుపల్లిలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏప్రిల్ 14న మోటర్ సైకిల్ యాత్ర ప్రారంబమై, జిల్లాలోని 5నియోజకవర్గాలను చుట్టుతూ 17వ తేదిన మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలోకి ప్రవేశించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి గ్రామాల్లోని ప్రజల సమస్యలను, ఇబ్బందులను గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి సమీకరించాలన్నారు. ఇల్లు లేఇన వారు, ఇంటి స్థలాలు కావాల్సినవారు, రూ. లక్ష రుణమాఫీ అర్హులైన రైతులు, నిరుద్యోగ భృతికి అర్హులైన యువకులు తదితర అంశాల ప్రాతిపధికన గుర్తించి యాత్రలో వస్తున్న నాయకత్వానికి తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. గత 6నెలలుగా గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, అధికారలు తక్షణమే స్పందించి వారి జీతాలను విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ/్యలు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తివ గోవిందరావు, బెజవాడ రవిబాబు, ఏపూరి రవీంద్రబాబు, బోనకల్, చింతకాని , మంధిర మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, పావులూరి మల్లికార్జున్, ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, పెరుమాళ్ళపల్లి ప్రకాశ్‌రావు, కూచిపూడి రవి,వ అబ్బూరి మహేష్, దూసరి గోపాలరావు, మదుపల్లి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల చరణ్, యంగల రాజేష్, జక్కుల నిఖిల్, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి అండగా ఉంటాం...



కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:

ఖమ్మం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ భవన్‌లో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,ఎంపీ రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వ రద్దుకు నిరసనగా వారికి మద్దతుగా సోమవారం నిర్వహించిన సంకల్ప సత్యదీక్ష శిబిరంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశం కోసం స్వతంత్రం తీసుకొచ్చిన గాంధీ కుటుంబం, దేశ ప్రజల కోసం ప్రాణాలు వదిలిన కుటుంబం పట్ల బీజేపీ ప్రభుత్వం ప్రజా క్షేత్రంలో పోరాడకుండా, కోర్టులను, జడ్జీలను అధికారాలను ఉపయోగించి,2 సంవత్సరాల జైలు శిక్ష పడే విధంగా చేసి దేశంలో వారి కుటుంమును అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.దానిని పెద్ద ఎత్తున కార్యకర్తలు తిప్పి కొట్టి రాహుల్‌గాంధీ కుటుంబానికి ప్రతి కార్యకర్త అండగా ఉండి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నమ్మరసం మిచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ దీక్షా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అద్యక్షులు రాయబారపు కవిరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, ఇల్లందు యోజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, అంబడిపూడి శ్రీను, భూక్యా శ్రీరాములు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, ఆలోతు శివ, మాలోతు ప్రేమ్‌కుమార్, లావుడ్యా వినోద్ పాల్గొన్నారు.




## చిరుధాన్యాల ప్రాముఖ్యత వివరణ



ఎర్రుపాలెం, మార్చి 27, ప్రభాతవార్త :

పోషణపక్షంలో భాగంగా ఎర్రుపాలెం 1 సెక్టార్ పరిధిలో ఎసీడీపీవో కృష్ణశ్రీ, హెచ్ఎం సంధ్యారాణిల ఆధ్వర్యంలో బనిగండ్లపాడు హైస్కూల్‌లో పిల్లలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి సోమవారం వివరించి, చిరుధాన్యాలతో చేసిన వంటకాలను ప్రదర్శించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు హెచ్‌బి పరీక్షలు నిర్వహించి, ఎత్తు, బరువు చూసి వారికి బాడీ మాస్ ఇన్‌డెక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శశి, స్కూల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుందాం



కామేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :

పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునని ఐసీడీఎస్ సీడీపీవో నారపరాజు దయామణి, డాక్టర్ నెల్లూరి చందన అన్నారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మిల్లెట్స్,పోషకాహారంపై సోమవారం అవగాహన నిర్వహించారు. రక్తహీనత, రక్తహీనత లక్షణాలు, ఏలాంటి ఆహారం తీసుకుంటే రక్తహీనతను అధిగమించగలం అనే విషయాలను సీడీపీవో దయామణి, డాక్టర్ చందన వివరించారు.బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్త శాతం ఎంత ఉందో... చెప్పడం జరిగింది.హ్యాండ్ వాష్, ప్రతిజ్ఞ కూడా చేయించారు. స్వచ్ఛతను పాటిద్దాం... ఆరోగ్యపథంలో పయనిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ, ఎం.పార్వతి, మ్యాట్రిన్ బి.వసంత,ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు, ఏఎన్ఎం ఉష,అంగన్వాడీ టీచర్‌లు వై.జ్ఞానమ్మ,డి. వసంత,ఎస్. సత్యవతి,ఎ .నిర్మల,ఆశా కార్యకర్తలు వాంకుడోత్ విజయ,కొర్రా నీల,చిప్పలపల్లి నాగలక్ష్మీ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి27, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలసి ఎంఈవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022అక్టోబర్ నుండి వంట బిల్లులతోపాటు కోడిగుడ్ల బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన రూ.2వేల వేతనాన్ని ప్రకటిచిన నాటినుండి అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజనపథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, మండల అధ్యక్ష,కార్యదర్శులు రాణి, యాకమ్మ, రాధిక, సరిత, చంద్రకళ, సుభద్ర, జయమ్మ, అరుణ, ఉమారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఎటువంటి ఒత్తిడి లేకుండా రాయాలి

**- కరపత్రాలు విడుదల చేసిన కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 27 - ప్రభాతవార్త:



పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా రాయాలని, కష్టమనిపించిన సబ్జెక్టుల్లో సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకొని ఆత్మస్థైర్యంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే కరపత్రాలను ప్రతీ విద్యార్థికి అందించేందుకు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్ష జీవన ప్రయాణంలో ముఖ్యంగా బాల్యంలో ఒక గొప్ప మలుపు అని, ఆ మలుపులో మీరు రాసే పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా ముగించుకొని మరొక ఉన్నత విద్యాలోకంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు, నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పోడుస్తున్న మోడీ ప్రభుత్వం

భూపాలపల్లి, మార్చి27, ప్రభాతవార్త

కేంద్రంలో అధికారంలో కోనసాగుతున్న మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షను డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడికి రాహుల్‌గాంధీని అడ్డుకునే శక్తి లేక కుట్ర పన్ని పార్లమెంట్‌లో సభ్యత్వం వేటు వేయటం జరిగిందని ఆరోపించారు. తన ఆస్తుల కోసం మోడీ యావత్ దేశం మొత్తంను కొల్లగొడుతూ రాహుల్‌గాంధీని నేరుగా ఎదుర్కోనే సత్తా లేకుండా ఇటువంటి నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రానున్న రోజులలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ దొమ్మాటి సాంబయ్య, టీపీసీసీ సభ్యులు చల్లూరి మదు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## కంటి వెలుగు శిభిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

భూపాలపల్లి, మార్చి27, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30వ వార్డు రెడ్డికాలనీలోని గాంధీ జూనియర్ కాలేజిలో సోమవారం కౌన్సిలర్ మాడ కమల కంటివెలుగు శిభిరంను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంను వార్డులోని ప్రజలు ఎప్రిల్ 10వ తారీఖు వరకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని ఈ సందర్భంగా కోరారు. భారత జాగృతి జిల్లా అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి, వైద్య అధికారులు యూసుఫ్, రాంమూర్తి, సరోజ, రమా, సారిక, లావణ్య, రజిత, రాజేశ్వరి, స్వరూప పాల్గోన్నారు.

## నవమి, పట్టాభిషేకం సందర్భగా జాగ్రత్తలపై ఆడియోను విడుదల చేసిన కలెక్టర్

కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:



శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు సౌకర్యార్థం తయారు చేసిన సమాచార పత్రాన్ని, భక్తులకు పాటించాల్సిన జాగ్రత్తలపై తయారు చేసిన ఆడియోను ఆయన విడుదల చేశారు. భక్తులకు తగు సమాచారం అందించేందుకు కొత్తగూడెం బస్టాండ్, రైల్వే స్టేషన్, కిన్నెరసాని, భద్రాచలం, టోల్‌గేట్, మార్కెట్ యార్డు, విస్తా కాంప్లెక్స్, దేవస్థానం ఏరియా, సబ్ కలెక్టర్ కార్యాలయం, తాతగుడి సెంటర్, డిగ్రీ కాలేజీ, ఆర్టీవో కార్యాలయం, కూరగాయల మార్కెట్, చర్ల రోడ్, యూబీ రోడ్, ఐటీడీఓ రోడ్, జూనియర్ కాలేజీ క్రీడా మైదానం, స్నానాల ఘాట్, బీఈడీ కళాశాల, అంబేద్కర్ సెంటర్ తదితర వాటి వద్ద సమాచారాన్ని అందించేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. పర్యవేక్షణ అధికారులైన వెంకటరమణ - 9441536060, వాల్యా 6301582152 నంబర్లకు కాల్‌చేసి చిన్నపిల్లలు తప్పిపోయిన వ్యక్తుల, చిన్నారుల సమాచారం కోసం తెలియజేయాలని చెప్పారు. సమాచార పత్రంలో తలంబ్రాలు కౌంటర్లు, ప్రసాదాల విక్రయ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవ ల కేంద్రాలు అన్ని తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్‌వో శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 999 సర్వేనంబర్ భూమిలో స్థిరనివాసం ధ్వంసం

**- కులాన్ని దూషించి చంపుతానని బెదిరింపులు**

**- తృటిలో తప్పించుకొని పోలీసులకు ఫిర్యాదు**

**- జమ్ముల సీతారామరెడ్డితో ప్రాణహాని ఉందని బాధితులు ఫిర్యాదు**



పాల్వంచ, మార్చి 27 - ప్రభాతవార్త:

తమ సంపూర్ణ అనుభవంలో ఉన్న సేద్యపు పట్టా భూమిలో సాగు చేస్తున్న సమయంలో తనను, తన కుమారులని ట్రాక్టర్‌తో ఢీ కొట్టి చంపుతానని బెదిరించి, కులం పేరుతో దూషించి, మా భూమిలో వేసుకున్న స్థిరనివాసాన్ని కూలగొట్టి కాలువలో పడేసిన పాల్వంచకు చెందిన జమ్ముల సీతారమరెడ్డి, అతని అనుచరులు ప్రసాద్, అనంతరెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాల్వంచ మండలం బంగారుజాల గ్రామానికి చెందిన తాటి వెంకటరమణ అనే మహిళ పోలీసులను ఆశ్రయించింది. మాకు పాల్వంచ మండలం పాల్వంచ రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 999 బంగారుజాల గ్రామ శివారులో నాకొడుకు వెంకటప్రసాద్ పేరా సబ్ డివిజన్ నంబర్ 999/156లో ఐదు ఎకరాలు, నా భరనత రాములు పేరా 999/157లో ఐదు ఎకరాలు కలిపి మొత్తం పది ఎకరాలు భూమి ఉంది. సదరు భూమిని సాగు చేస్తున్న సమయంలో ఈ నెల 23వ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో మా భూమిని సాగు చేస్తున్న జమ్ముల సీతారాంరెడ్డి అనుచరులు పాత పాల్వంచ సాకలిబజార్‌కు చెందిన ప్రసాద్, పాల్వంచకు చెందిన అనంతరెడ్డిలతో మా భూమిలో వేసుకున్న స్థిర నివాసాన్ని కూలగొట్టి పడేసి నన్ను, నా కుమారులను ట్రాక్టర్‌తో ఢీ కొట్టి చంపుతామని బెదిరించారు. నన్ను , నా కుమారులను కులం పేరుతో దూషించి ట్రాక్టర్‌తో చంపుతామని బెదిరించగా తృటిలో తప్పించుకొని పక్కకు వెళ్లి మా అల్లుడికి సమాచారం ఇవ్వగా డయల్ 100కు ఫోన్ చేశారు. తర్వాత తక్షణమే పాల్వంచ పోలీసులు స్పందించి సదరు ప్రదేశానికి వచ్చి జరిగిన విషయం తెలుసుకున్నారు. మరలా మరుసటి రోజు 24వ తేదీన సదరు మా భూమిలో స్థిరనివాసాన్ని నిర్మించుకొని విత్తనాలు వేయడం జరిగింది. అయినా మరలా మాపైన జమ్ముల సీతారాంరెడినడ అనుచరులు దాడికి వచ్చారు. తమకు సీతారాంరెడ్డితో పాటు అతని అనుచరులతో ప్రాణహాని ఉందని, తమకు న్యాయం చేయాలని, తమ భూమిని తమకు ఇప్పించాలని వారు కోరుతు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఉద్యోగ విరమణ ఉద్యోగికి ఘన సన్మానం

భూపాలపల్లిరూరల్, మార్చి27, ప్రభాతవార్త



తపాల శాఖలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగికి తోటి ఉద్యోగులు ఘన సన్మానం చేశారు. భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం గ్రామంలో తపాల శాఖలో ఉప బ్రాంచీ పోస్టమాస్టర్‌గా 46 ఏళ్ల పాటు విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన వలస లక్ష్మి మనోహర్ దంపతుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి సబ్ పోస్టమాస్టర్ ఎండి ఖలీల్‌పాష అద్యక్షత వహించగా తపాల శాఖ హన్మకొండ డివిజన్ సూపరెండెంట్ భూక్య నందా, భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్, ఏఐజిడిఎస్‌యు హన్మకొండ డివిజన్ సెక్రటరి బొడ్డున వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన వలస లక్ష్మి మనోహర్ దంపతులను శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి తపాల శాఖ పరిధిలో పనిచేసిన ఓ రాజిరెడ్డి, సతీష్, రాఖేష్, ధనలక్ష్మిలకు పదోన్నతి రాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు పక్కల మాదవి మల్లయ్య, గుగులోత్ జ్యోతి మాన్‌సింగ్, ఎంపిటిసి బొడ్డు సమ్మయ్య, గొల్లబుద్దారం బ్రాంచీ పోస్టమాస్టర్ గోగు లక్ష్మినారాయణ, భూపాలపల్లి ఉప తపాల శాఖ పరిధిలోని ఉద్యోగులు పాల్గోన్నారు.

# వర్తక, వ్యాపార సంఘాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:

వర్తక, వ్యాపార సంఘాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజు తగ్గించాలని ఎమ్మెల్యే వనమా కలిసి కొత్తగూడెం వర్తక, వ్యాపార సంఘాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి ట్రేడ్ లైసెన్స్ తగ్గింపునకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వర్తక, వాణిజ్య సంఘాల నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న బజార్, పెద్ద బజార్, వాణిజ్య, వర్తక, వ్యాపార వర్గాలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.






## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీబీజీకేఎస్

కొత్తగూడెం టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:



ఇంతేజామీ కమిటీ రామవరం జామియా మసీద్ లో ఇఫ్తార్ విందును ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ విందులో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ పాల్గొని పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించిన మాసమని, రమదాన్ మాసంలోనే ఈ పండుగ జరుపుకుంటారని, దీనికి ఎంతో పవిత్రత ఉందని అన్నారు. ఈ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర అని అన్నారు. ఈ నెలలో ముస్లీంలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా, జకాత్, దానధర్మాలు చేస్తుంటారని, క్రమశిక్షన, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రమదాన్ మాసం జకాత్‌తో పాటు ఫిత్రా దానానికి రమదాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. అనంతరం ముస్లీంలు అందరూ కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా, సదర్ మసూద్, సత్తార్ మహ్మద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, మార్చి 27 - ప్రభాతవార్త:

హత్యకేసులో మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన కుంజాల లక్ష్మణ్‌కు ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... శివలింగాపురంకు చెందిన కుంజా లక్ష్మణ్ చంద్రుగొండ మండలం బెండాలపాడు నరగామంలో బంధువుల అమ్మాయి వివాహానికి 2018 మే 5వ తేదీన హాజరయ్యాడు. కుంజా లక్ష్మణ్, మడకం జయరాజు సాయంత్రం ఏడు గంటలకు మద్యం సేవించి కుంజా సోమమ్మ (65) ఇంటి దగ్గరికి వెళ్లా మడకం సోమమ్మ వారిని విడదీయగా నన్ను కొట్టకుండా ఆపుతావా అని లక్ష్మణ్ తన పక్కనే బడితే తీసుకొని సోమమ్మ ఛాతిపై కడుపుపై బలంగా కొట్టగావంశీ, స్వాతి కలిసి చంద్రుగొండ గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైదనయం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించగా అప్పటికే చనిపోయిందని డాక్టర్ తెలిపారు. చంద్రుగొండ పోలీసులకు 2018 మే 6వ తేదీన కుంజా వంశీ ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. ప్రసాద్ కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆన్.వెంకటేశ్వర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షుల విచారణ అనంతరం కుంజా లక్ష్మణ్‌పై నేరం రుజువు అయిందని కోర్టు భావించి ఐదు సంవత్సరాలకు కఠిన కారాగార శిక్ష విధించింది. రూ.10 వేలు జరిమానా వేశారు. జరిమానా చెల్లించనిచో మరో నెల కఠిన కారాగార శిక్ష ఉంటుందని తీర్పు చెప్పారు. కోర్టు లైజన్ ఆఫీసర్ వీరబాబు, చంద్రుగొండ కోర్టు హెచ్‌సీ రవిలు సహకరించారు.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌పై సీఎం తక్షణమే స్పందించాలి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్

జూలూరుపాడు, మార్చి 27 - ప్రభాతవార్త:

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌పై సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన జూలూరుపాడు ప్రధాన రహదారిపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొట్లాడి పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అక్రమార్కులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుకుంటున్నారని, పల్లె నుంచి పట్టణానికి వెళ్లి ఉద్యోగమే జీవితంగా చదివే విద్యార్థులకు ప్రభుత్వాలు గండికొట్టే పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. పల్లెలో ఎంతో కొంత డబ్బులు సంపాదించుకొని కోచింగ్ సెంటర్ అద్దె రూములు తీసుకొని తిని తినక భయం పడుతూ కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం చేసే దిశలో ప్రభుత్వం మారిందని అనర్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటువలె జరిగిన టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌పై తక్షణమే సీఎం కేసీఆర్ స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## లిఫ్ట్ అడిగిన చిన్నారిపై వికృత చేష్టలు చేయబోయిన ప్రబుద్ధుడు

- తల్లిదండ్రులకు చెప్పిన చిన్నారి
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

చంద్రుగొండ, మార్చి 27 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు తెచ్చినా... ఎన్ని శిక్షలు అమలు చేసినా... మానవ మృగాలకు బుద్ధి మాత్రం రావడం లేదు. చిన్నారులపై రాష్ట్రంలో ప్రతీ రోజు ఏదో ఒక చోట వికృత చేష్టలు జరుగుతూనే ఉన్నాయి. అలాంటి ఘటనే చంద్రుగొండ మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఓ చిన్నారి తాము నివసిస్తున్న ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లేందుకు బైక్‌పై వస్తున్న వ్యక్తిని లిఫ్ట్ అడిగింది. అక్కడే ఉన్న మరో మహిళ పాపను బండెక్కించి పంపారు. బండి ఎక్కించుకున్న వ్యక్తి పాపపై వికృత చేష్టలు చేయడంతో భయపడిన చిన్నారి వణుకుతూ భయపడుకుంటూనే పాఠశాలకు వెళ్లింది. దగ్గర్లో ఉన్న తల్లి ఆ పాప వద్దకు వెళ్లి అడుగగా భయపడుకుంటూ లిఫ్టించిన ఆయన తనపై చేతులు అక్కడ ఇక్కడ వేశాడని తెలపడంతో స్కూల్ నుంచి పాపని ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులు అడుగగా విషయం తల్లిదండ్రులకు తెలిపింది. తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాప తల్లిదండ్రులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రబుద్ధుడిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు., మండలంలో కొన్ని సంవత్సరాల క్రితం ఇలాంటి ఘటనలో ఓ అమ్మాయిపై కొందరు యువకులు అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన కూడా ఉంది. ప్రబుద్ధిడిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం నేడు మంగళవారం నిర్వహించనున్నారు. జెడ్పీ సమావేశం మందిరంలో ఉదయం 10 గంటల నుంచి ఈ సమావేశం జరగనుంది. పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పురోగతి, తీసుకోవాల్సిన చర్యలు, వివిధ ప్రభుత్వశాఖల పనితీరుపై సభలో చర్చించనున్నారని జెడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.వి. అప్పారావు తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎజెండాలో పొందుపర్చిన అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు.

## ప్రారంభమైన నూతన క్వార్టర్ల నిర్మాణ పనులు

కొత్తగూడెం టౌన్, మార్చి 27 - ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ మైదానం పక్కన నిర్మిస్తున్న నూతన క్వార్టర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణం చేపట్టనున్న ప్రాంతంలో ఉన్నటువంటి జామాయిల్ తోటను చదును చేస్తున్నారు. ఏరియాలో మొతనతం 352 క్వార్టర్లు, సత్తుపల్లిలో 82 నిర్మాణానికి యాజమాన్యం తెలిపింది. ఇందులో ప్రొఫెసర్ జయశంకర్ మైదానం పక్కన ఉన్న 13 ఎకరాల స్థలంలో 210 ఎండీ టైప్ క్వార్టర్ల నిర్మాణం జరగనుంది. ఎంసీ, సీ టైప్ క్వార్టర్లను 4ఇంక్లైన్ రెస్క్యూస్టేషన్ వద్ద కట్టడానికి నిర్ణయించారు. పనులు జరుగుతున్న ప్రదేశాన్ని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, చిలక రాజయ్య, మోహన్‌రెడ్డి, ప్రసాద్, నరసయ్య, నాగభూషనం, రమేష్‌లు పరిశీలించారు.

## కులమతాలకు అతీతంగా అంబేద్కర్, జగ్జీవన్ జయంతి ఉత్సవాలు జరపాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 27 - ప్రభాతవార్త:

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం జయంతులను కులమతాలకు అతీతంగా, దళిత, అగ్రవర్ణ అని తేడా లేకుండా అందరినీ కలిపి కమిటీ వేసి జయంతి ఉత్సవాలు జరపాలని జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో వినతి పత్రాన్ని అందించారు. జిల్లా కేంద్రంలో తక్షణమే అంబేద్కర్ భవనం నిర్మించాలని, దళిత విద్యార్థులకు ఉచిత కోచింగ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇస్తున్నప్పటికీ జిల్లా నలుమూలల నుంచి వచ్చే పేద విద్యార్థులకు వసతి, భోజనం ఏర్పాట్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు



గురవుతున్నారని తక్షణమే వారికి వసతి, భోజన సౌకర్యం కల్పించాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గంలో హెడ్డాఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్లక్ష్యానికి గురవుతోందని, వెంటనే మరమ్మతులు చేయించి ప్రభుత్వం ఆధీనంలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావణ్య, గందం కల్పన, గిడ్ల శానయం కుమార్, సారిక, శివ, రామకృష్ణ, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలి

**- ఐడీవోసీలో ప్రజావాణి**

**- పాల్గొన్న కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:* అన్ని శాఖల సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం అధికారులకు ఎండార్స్ చేశారు. అన్నిశాకల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల నుంచి బయోమెట్రిక్ ఆధారంగానే వేతనాలు చెల్లింపు విధంగా ఉంటుందని, గైర్హాజరైన కాలానికి వేతనం చెల్లించబడదని అన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉంచితే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వారం రోజుల్లో పరిహారం అందించే విధంగా ఆర్డీవోలు చరనయలు తీసుకోవాలని, క్లియర్‌గా ఉన్న భూఉల రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి నిర్వహించే అన్నదానం నిమిత్తం బియ్యం వితరణ



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించే శ్రీరామనవమి సందర్భంగా వచ్చే భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదానం నిమిత్తం ఐటీసీ పీఎస్‌పీడీ 25 క్వింటాల బియ్యాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీకి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ అధికారులు, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

**-గోటి తలంబ్రాలు పంపిణీ**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించే శ్రీరామనవమి (శ్రీసీతారాముల కళ్యాణం)కు ఉపయోగించే తలంబ్రాల నిమిత్తం సోమవారం రాజమండ్రి వాస్తవ్యులు గోటి తలంబ్రాలను ఈవో రమాదేవీకి అందజేశారు.

# కార్యకర్తలకు అండగా సిపి(ఐ)ఎం



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:* కార్యకర్తలకు సిపి(ఐ)ఎం ఎప్పుడు అండగా ఉంటుందని సిపి(ఐ)ఎంకి బలము బలహీనత కార్యకర్తలేనని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి సక్కుబాయిని పార్టీ పట్టణ కమిటీ బృందం తన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్యం పట్ల పలు సూచనలు చేసి మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ.. పార్టీ సభ్యులకి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బూర్జువ రాజకీయ పార్టీల లాగా కార్యకర్తలను వాడుకొని వదిలేసే పద్ధతి సిపిఎంకి ఉండదనని ఆయన అన్నారు. భవిష్యత్తులో సక్కుబాయి ఆరోగ్య విషయంలో పార్టీ పూర్తి బాధ్యత తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపి(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుఆరలు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, పారెల్లి సంతోష్‌కుమార్, నాదెళ్ల లీలావతి, సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, పట్టణ కమిటీ సభ్యులు బెల్లం కొండ కుసుమ డి.సీతాలక్ష్మి, ఏజే గౌతమి, జీవనజ్యోతి, యు.జ్యోతి తదితరులు పాల్గొని, సక్కుబాయిని పరామర్శించారు.

# పర్ణశాలలో పార్కింగ్ వేలంపాట ఖరారు

**-బోటు షికారు వేలం**

**పాటలు వాయిదా**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::* మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గ్రామపంచాయతీ సోమవారం పార్కింగ్, బోటు షికారుకు వేలంపాటలు నిర్వహించారు. దుమ్ముగూడెం ఎంపీవో జీ.ముత్యాలరావు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అధ్యక్షతన ఈ వేలంపాటలు నిర్వహించారు. వాహన పార్కింగ్ వేలంపాటను సోయం రమేష్ అనే వ్యక్తి రూ.26,60,000లకు హెచ్చుపాట దారుడిగా నిలిచి వాహనపార్కింగ్ పాటను దక్కించుకున్నాడు. అలాగే బోటు షికారుకు వేలంపాటలు నిర్వహించగా మద్దతు ధర రానందున బోటు షికారు వేలంపాటను 01.04.2023వ తేదీకి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెల్లం ధర్మరాజు, ఉపసర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్‌పీఎఫ్, పోలీసుల ఆధ్వర్యంలో సామాగ్రి పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



సీఆర్‌పీఎఫ్ 141 -ఏ బెటాలియన్, దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో వలస గొత్తికోయ గ్రామాలైన గద్దమడుగు, ములకనాపల్లి గ్రామాలలో ఉన్న ప్రజలకు స్టీల్ కంటైనర్‌లు, స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్‌లు, యువతకు క్రీడా సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. 141



-ఏ సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ప్రశాంత్‌ధర్ ఆదేశాలతో అసిస్టెంట్ కమాండెంట్, కే.ఎం.రేవతి అర్జున్, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ ఆర్కే చౌరాసియా ఆధ్వర్యంలో ఈ సామాగ్రిని పంపిణీ చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ వైద్యురాలు డాక్టర్ బీ.కల్పన ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 200ల మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న యువతకు వాలీబాల్, స్పోర్ట్స్ కిట్స్, క్యారమ్, బోర్డ్, చెస్ బోర్డులను పంపిణీ చేశారు. యువత సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఎదురైనా దుమ్ముగూడెం పోలీసులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు రవికుమార్, కేశవ్, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# స్వచ్ఛ నవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు పారిశుధ్య పనులు చాలా ముఖ్యమైనవి

**- కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:* స్వచ్ఛ శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం కార్యక్రమాలు నిర్వహణలో పారిశుధ్య కార్యక్రమాలు చాలా ప్రధానమైనవని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో పారిశుధ్య విధులు నిర్వహించే ఎంపీవోలు, కార్యదర్శులకు ప్రత్యేక ఏకరూప దుస్తులును పంపిణీ చేశారు. గత ఏడాది పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని అన్నారు. పట్టణాన్ని జల్లెడపట్టి వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా తయారు చేయాలని చెప్పారు. పట్టణంతో పాటు సెక్టార్లలో కూడా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు పట్టణాన్ని 15 జోన్లుగా విభజించామని, ప్రతీ జోన్‌లో పారిశుధ్య పనులు పర్యవేక్షణలకు 17 ఎంపీవోలును 100 మంది కార్యదర్శులను కలిపి మొత్తం 400 మంది పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో రమాకాంత్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆగిన ఆసరా పెన్షన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



*ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:*
వివిధ కాణాల వలన లబ్ధిదారులకు చెల్లింపులు లేక ఆగిన ఆసరా పెన్షన్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, తహశీల్దార్లతో ఆసరా పెన్షన్ల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కారణాలతో ఆగిపోయిన ఆసరా పెన్షన్ల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భర్త ఆసరా పెన్షన్ లబ్ధిదారుడిగా ఉండి మరణిస్తే భార్యకు ఆ పెన్షన్‌ను వర్తించేలా చేసి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఈ తక్షణ వృద్ధాప్య పెన్షన్లు 810 ఉన్నాయని, వెంటనే క్షేత్ర పరిశీలనలు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మరణ ధృవీకరణ పత్రం ఆధారంగానే ఆసరా పెన్షన్ల తొలగింపు చేయాలని, గత ఒకటిన్నర సంవత్సరం నుండి మరణించిన వారి పెన్షన్లు తొలగింపు జాబితాలోని కేసులన్నీ తిరిగి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి, ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వెంటనే దిద్దుబాటు చేయాలన్నారు. జిల్లాలో ఆధార్ మ్యాపింగ్ కానీ పెన్షన్లు 628 ఉన్నట్లు, వెంటనే అట్టి వాటిని ఈకెవైసీలో అప్‌డేట్ చేసి చర్యలు తీసుకోవాలని, ఒకే ఇంట్లో 2 పెన్షన్లు ఉన్న కారణంతో 110 పెన్షన్లు స్టేట్ నుండి తిరస్కరించబడ్డాయని, అలాంటి వాటిని తనిఖీలు చేసి ఒకే ఇంట్లో వికలాంగ, వృద్ధాప్య పెన్షన్లుగా ఉంటే అర్హులుగా పరిగణించి రోల్ బ్యాక్ కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా పెన్షన్ల విషయంలో వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని, ఉపాధిహామీ పనుల్లో మెటీరియల్ కాంపోనెంట్‌కి సంబంధించి చెల్లింపులు జనరేట్ చేయాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి మంజూరైన 10 లక్షల రూపాయల పనుల విషయంలో విషయంలో ప్రతిపాదనలు సిద్ధంచేసి వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్డీవో విద్యాచందన, ఎల్డీఎం శ్రీనివాసరెడ్డి, డీపీఎం రేవతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

*ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:*
గ్రీవెన్స్‌డే దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌డేను పురస్కరించుకొని ఐడీఓసీలోని సమావేశం మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం, బేతుపల్లి గంగారం మత్స్య






పారిశ్రామిక సహకారం సంఘం కమిటీ సభ్యులు తమకు బేతుపల్లి చెరువులో చేపలు పట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరగా చర్యలకై జిల్లా మత్స్యశాఖ అధికారిణి ఆదేశించారు. సింగరేణి మండలం పేరుపల్లి సూర్యతండాకు చెందిన సిహెచ్. హచ్చి తాను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోకు సూచించారు. వైరా గ్రామంకు చెందిన కాసిమల్ల జ్యోతి తనకు రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు లేవని, తన కుమారుడికి గుండెలో రంధ్రాలు ఉన్నాయని, చికిత్సకు అయ్యే ఖర్చు భరించే స్థోమత లేదని ధృవీకరణకై కోరగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. మధిర మండలం మాటూరుపేట గ్రామానికి చెందిన దాసు తనకు చెందిన సర్వే నెం. 705/అ లో 0.03 కుంటల భూమి ఉందని, దాని పాస్‌బుక్ డేటా సవరింపుకు దరఖాస్తు సమర్పించగా తగు చర్యలకై తహశీల్దార్‌కు సూచించారు. వైరా మండలం 20వ వార్డు కౌన్సిలర్ గుగులోత్ లక్ష్మీబాబయి, 8వ వార్డు కౌన్సిలర్ కన్నెగంటి సునీతలు తమ వార్డుల్లో డ్రైన్లు, సీసీ రోడ్లు,



వైకుంఠదామాల కొరకు నిధులు మంజూరు చేయాలని అర్జీ సమర్పించగా తగిన చర్యలకై పీఆర్ఈఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకునేలా పర్యవేక్షణ చేయాలి

**-కలెక్టర్ వి.పి. గౌతమ్**



*ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:*
దళిత బందు యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ, యూనిట్ల రెండో విడత వాయిదా మంజూరు, గ్రౌండింగ్ అయిన నిర్వహణకు నైపుణ్య శిక్షణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితబంధు పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టిన చింతకాని మండలంలో 3,462 మంది లబ్ధిదారులకు గాను 3,385 మంది లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేస్తామన్నారు. యూనిట్లను స్వయంగా లబ్ధిదారులే నిర్వహించాలని, లీజుకు ఇవ్వడం తదితరాలతో అంతగా లాభం ఉండదని, పథక్ష లక్ష్యం నెరవేరదని అన్నారు. లీజుకు ఇచ్చిన యూనిట్లను స్వాధీనం చేసుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి అవసరమైతే ఇంకా శిక్షణ ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని, జేసీబీ, అజాక్స్, హార్వెస్టల డ్రైవింగ్, నిర్వహణపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు అద్దె వాహనాలను తీసుకునేటప్పుడు, దళితబంధు యూనిట్ల క్రింద మంజూరైన వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు దళితబంధు క్రింద మంజూరైన జేసీబీ యూనిట్ల జాబితా, వివరాలు ఇచ్చి, చేపట్టే పనుల్లో వినియోగించే విధంగా చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇంకా గ్రౌండింగ్‌కు ఉన్న మిగులు యూనిట్లపై వ్యక్తిగత శ్రద్ధపెట్టి పూర్తి చేయాలని తెలిపారు. యూనిట్ల నిర్వహణపై సర్పంచ్‌లు, దళితబంధు కమిటీని బాధ్యులను చేయాలని, దుర్వినియోగం చేసిన గ్రామంలో ఇకముందు యూనిట్ల మంజూరులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్వో శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మంచిపేరు తెచ్చుకోవాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

*ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:*



విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మంచిపేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీ సమావేశం మందిరంలో హైకోర్టు ఇంటీరియం ఆదేశాల మేరకు సస్పెన్షన్‌లో ఉన్న ఒరుగంటి కృష్ణయ్యకు టెక్నికల్ అసిస్టెంట్‌గా కూసుమంచిలో పోస్టింగ్ ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు. వివరాల్లోకెళ్తే.. ఒరుగంటి కృష్ణయ్య డీఆర్డీఏలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ వ్యక్తిగత కారణంతో 2014లో సస్పెండ్ అయ్యారు. అభ్యర్థి హైకోర్టుకు వెళ్లి సస్పెన్షన్ విషయంలో కేసు వేయగా హైకోర్టు నుండి అభ్యర్థిని ఉద్యోగంలో కొనసాగించమని ఇంటీరియం ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వులను అభ్యర్థి సోమవారం గ్రీవెన్స్‌డే కలెక్టర్ అందజేసి న్యాయం చేయాలని కోరడంతో కలెక్టర్ వెంటనే స్పందించి నియామక ఉత్తర్వులు జారీచేసి కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్వో శిరీష, డీఆర్డీవో విద్యాచందన, అధికారులు తదితరులు ఉన్నారు.

# లకారం ట్యాంక్‌బండ్‌పై తెప్పోత్సవం

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:*



ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై సోమవారం ఇందిరానగర్ కాలనీ పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నందు నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్‌బండ్‌పై సాయంత్రం 5 గంటలకు తెప్పోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, గాయనీ, గాయకులు, సినీ నటులతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు నారాయణరావు, కొత్త రవి, సైదుబాబు, అర్చకులు పవన్ ఉమార్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్లో పోషణ్ పక్వాడ నిర్వహణ

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:*



పోషణ పక్వాడ సందర్భంగా 21వ డివజన్లో అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 20వ డివిజన్ కార్పొరేటర్ ప్రశాంతలక్ష్మీ, 21వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీష్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు.

# మణుగూరు

# చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలి

**-సీడీపీవో జయలక్ష్మి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*

ప్రతి ఒక్కరు చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలని మణుగూరు సీడీపీవో జయలక్ష్మి అన్నారు. ఆమె సోమవారం సాంబాయిగూడెం సెక్టార్ అంగన్‌వాడీ-1 కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పీచు, పిండి పదార్థాలు, ఐరన్, కాల్షియం అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 60 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్త శాతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, భద్రమ్మ, సర్పంచ్ తిరుపతమ్మ, కె.నాగేశ్వరావు, నందిని, వెంకటలక్ష్మి, రాణి, జ్యోతి, భవాని, విజయలక్ష్మి, రజిని అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీజీవీబీలో నేషనల్ బ్యాంక్ కల్పించే అన్ని రకాల సర్వీసులు

**-రీజనల్ మేనేజర్ ఉదయ్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*



నేషన్ బ్యాంక్ కల్పించే అన్ని రకాల సర్వీసులు ఏపీజీవీబీలో కల్పించడం జరుగుతుందని ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఉదయ్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పీవీ కాలనీ సమితి సింగారం బ్రాంచి పునఃప్రారంభించి మాట్లాడారు. అధిక సంఖ్యలో ఖాతాదారులు బ్యాంక్ పునఃప్రారంభానికి విచ్చేయడం సంతోషంగా ఉందన్నారు. అధిక సంఖ్యలో ఖాతాదారులు ఏపీజీవీబీ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ జలేందర్, నెహ్రూ, బ్రాంచి మేనేజర్లు జి.మహేందర్, ప్రభాకర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండరామాలయంలో కళ్యాణం పనులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలోని శ్రీ కోదండరామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా పసుపు కొట్టు కార్యక్రమంతో కళ్యాణం పనులు ప్రారంభించారు. ఈ నెల 28న హోమం, 29న ఉత్సవ మూర్తుల గోదావరి స్నానం, గోదావరి పుణ్య జలంతో మూల విరాట్‌లకు అభిషేకంతోపాటు శ్రీరాముడు పెళ్లి కుమారు డుగా సీతా మహదేవిని పెళ్లి కుమార్తెగా చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 30 శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం, అనంతరం అన్నాదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 31న శ్రీరాముడి పట్టాభిషేకం అనంతరం ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు కోరారు.

## ఈ నెల 28న ద్విచక్రవాహనాలకు వేలం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*

ఈ నెల 28న మణుగూరు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో వివిధ ఎక్సైజ్ నేరాల కింద పట్టుబడిన నాలుగు ద్విచక్రవాహనాలకు ప్రభుత్వం వేలం పాట స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రాంమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రభుత్వ వాహనాల వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఉదయం 11 గంటలలోపు స్టేషన్‌కు రావాలని ఆయన కోరారు.

## అంతర్గత ఉద్యోగాలకు రాత పరీక్ష

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో పని చేస్తూ చార్జర్ సేఫ్టీ ల్యాంప్‌గా పని చేయుటకు ఆసక్తి, అర్హతగల అంతర్గత ఉద్యోగులకు సోమవారం పైలెట్ కాలనీ ఎంవీటీసీ కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షను ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ అధికారి వెంకటరమణ, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, అడిషనల్ మేనేజర్ లక్ష్మణ్‌రావు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిపల్లిలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 27:*

మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో సోమవారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత జ్వరంతో ఉన్న గ్రామస్తుల రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, ఉమేష్, శైలజా, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భూపాలపల్లి, మార్చి 27, ప్రభాతవార్త*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పై కేంద్రం చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

**- సత్యాగ్రహం కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు**

*ప్రభాతవార్త,ఖమ్మం మార్చి 27:*



దేశంలో ప్రజాస్వామ్యం నేడు మోడీ పాలనలో ప్రమాదంలో పడిందని ఖమ్మంలో సత్యాగ్రహంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. త్యాగాల కుటుంబంలోనుంచి వచ్చిన కాంగ్రెస్ జాతీయ అగ్రనేత రాహుల్‌గాంధీ జాతీయ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఆదానీకి కంపెనీలన్నీ దోచి పెడుతుందని విమర్శించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు సత్యాగ్రహాన్ని నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావీద్ తదితరులు ప్రసంగించారు. రాహుల్‌పై కుట్ర పూరితంగా బీజేపీ వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం రాహుల్‌గాంధీని చూసి భయపడుతుందని, అందుకే అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, రాయల నాగేశ్వరరావు, వీరభద్రం, బొందయ్య, శేఖర్‌గౌడ్, లక్ష్మణ్, నాగేశ్వరరావు, గౌస్, అబ్బాస్‌బేగ్, శంకర్ నాయక్, బండి నాగేశ్వరావు, వెంకటయ్య, కనకరాజు, ఆనందరావు, గోపి, వీరయ్యగౌడ్, పుల్లయ్య, బాబు, బాలాజీ, సురయ్య, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి కార్యాలయంలో అటెండర్ మృతి

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :*



ఖమ్మం మున్సిపల్‌కార్పొరేషన్‌లో టౌన్‌ప్లానింగ్ విభాగంలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న భాగ్యలక్ష్మి సోమవారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆమె మృతికి తోటి ఉద్యోగులు సంతాపం ప్రకటించారు. మృతురాలికి ఒక కొడుకు, కుమార్తె ఉన్నారు.

# అటు ఆక్రమణలు.. ఇటు వాహనాల రద్దీ..




**- బోడు రోడ్డు సెంటర్లో వాహన దారుల అవస్థలు- రోడ్డు ఆక్రమించి అక్రమ సంపాదన**
**- ఆక్రమణపై పట్టించుకునే నాథుడేడి..?- వాహనదారులకు తప్పని జరిమానాలు**

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండల కేంద్రంలో బోడు రోడ్డు కూడలి ఆ కేంద్రానికి ఆయుపట్టు. అలాంటి కూడలి ఆక్రమణలకు గురౌతుంది. అడ్డు చెప్పే వారు లేక పోవడంతో ఆడిందే ఆటగా మారింది. ఆర్అండ్బి స్థలాన్ని గజానికో అద్దె చెప్పి అమాయకుల వద్ద వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు. ఏ శాఖకు చెందిన అధికారులకు పట్టక పోవడంతో ఈ కూడలిలోని కొందరికి ఆడింది ఆటగా మారి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నించే గొంతు లేక పోవడంతో ఇష్టానుసారంగా ఆక్రమణల స్థలాలకు అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. ప్రధాన కూడలి కావడంతో ద్విచక్ర వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాక నానా యాతన పడుతున్నారు. రోడ్డుకు దగ్గరగా పెడితే పోలీసులు ఫోటోలు తీసి జరిమానాలు విధిస్తుండటంతో విస్తు పోతున్నారు. ఆక్రమణల స్థలంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉన్నా, పలుకుబడితో ఆక్రమణలు చేసి రోడ్డు మధ్యలోకే వచ్చి వ్యాపారాలు చేస్తుండటంతో ప్రజలు మిన్నకుంటున్నారు. బోడు రోడ్డులో అర కిలోమీటరు వరకు డివైడర్తో విస్తరణ చేసి వదిలేయడంతో, కూడలికి రాగానే రద్దీ పెరిగి ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బిక్కుబిక్కు మంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రద్దీగా ఉండే సమయంలో కూడా పోలీసుల నిఘా లేకపోవడంతో అక్కడి యజమానుల ఇష్టారాజ్యమైంది. గజం స్థలాన్ని రోజుకు ఏబై రూపాయలకు అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నెలకోసారి ఆర్అండ్బి అధికారులు వచ్చి కొలతలు కొలిచి వెళ్లడమే తప్ప రహదారి విస్తరణ పనులు చేపట్టక పోవడాన్ని ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం



చేస్తున్నారు. ప్రధాన కూడలి, ముఖ్యంగా ఎప్పుడూ రద్దీగా ఉంటే ప్రాంతంపై పోలీసులు కూడా నిఘా పెంచక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ రహదారిలోనే సింగరేణి ఇల్లెందు ఏరియాకు ఆయుపట్టు అయిన కోయగూడెం ఉపరితలగని ఉన్న విషయం విధితమే. అక్కడి నుంచి బొగ్గు రవాణా నిత్యం వేల టన్నుల్లో రోజుకు వందల లారీల్లో రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా రవాణా అవుతున్న విషయం కూడా తెలిసింది. బొగ్గు లోడుతో వచ్చే లారీలు కూడా బోడు రోడ్డు సెంటర్కు రాగానే ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని వాహనం నడపాల్సిన దుస్థితి ఏర్పడింది. స్థానికులు ఎవరికి చెప్పాలో, చెప్పినా పట్టించుకుంటారో లేదో అన్న భయంతో ఎవరికీ చెప్పుకోలేక లోలోపల కుమిలిపోతున్నారు. ముఖ్యంగా పండుగలు, సోమ, శనివారాలు వచ్చాయంటే ఇక్కడ రద్దీ విషయాన్ని చెప్పనలిమి కాదు. అయినా కనీసం రద్దీని అదుపు చేసే నాథుడు కూడా లేక పోవడంతో వాహన దారులు నానా ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. మండల కేంద్రానికి ఆయుపట్టు టేకులపల్లి గ్రామపంచాయతీ అయినా పంచాయతీ అధికారులు కూడా పట్టింపు లేకుండా పోయింది. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిని నివారించడంలో విఫలం అయ్యారనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఒకవైపు ఆటోలు, మరోవైపు ద్విచక్ర వాహనాలతో నిత్యం రద్దీ ఉండటమే కాకుండా పార్కింగ్ స్థలం కూడా లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం వెళ్లే మార్గంలో ఈ కూడలి వద్దే ఆటోలు గుంపులుగా పెట్టడంతో మూల మలుపులో భారీ వాహనదారులు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మూలమలుపులో గజం స్థలాన్ని రోజుకు రూ.ఏబైకి పైగానే అద్దెకిస్తు కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఆర్అండ్బి అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కాస్త దృష్టి సారించి ఆక్రమణలను తొలగించి రోడ్డుకు సెంటర్ నుంచి ఏబై అడుగుల దూరం వరకు విస్తరించి విశాలంగా ఏర్పాటు చేయడమే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చీపోయే వారికోసం మూత్ర శాలలతో పాటు, బస్సెల్టర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. జానెడు జాగను చూసి ఉరుకులు పరుగులుగా ఇష్టారాజ్యంగా అద్దెలకు ఇస్తున్న వారిపై అధికారులు కూడా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఏర్పాటు చేసి వారిని కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. దీనిని పాటిస్తే అటు ఆక్రమణలు తొలగించడమే కాకుండా, ఇటు రద్దీని కూడా నివారించిన వారవుతారు.

## పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన జీఎం



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఖాళీగా ఉన్న హెడ్ చైన్మెన్, చైన్మెన్, ఆఫీస్ అటెండెంట్ పోస్టులకు గత వారం రాత పరీక్ష, ప్రాక్టిల్ పరీక్ష, ముఖాముఖి నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో అర్హులైన ఉద్యోగులకు సోమవారం జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిక కమిటీ సభ్యులు ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా భద్రతాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్రావు, ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్లు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

జాతీయ క్షయవ్యాది నిర్మూలన సందర్భంగా క్షయ వ్యాధి గ్రస్తులకు రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ద్వారా అందజేసిన పౌష్టికాహారాన్ని సోమవారం ఇల్లెందులోని ప్రభుత్వ ఆస్పత్రిలో అందజేశారు. దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా తరిమివేయాలని భారత దేశం క్షయ వ్యాధి రహిత దేశంగా ఉంచేందుకు ప్రధాని టీబీ ముక్త భారత్ అభియాన్ అనే ప్రోగ్రాం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి హరీష్రావు రాష్ట్రంలో టీబీ రహిత రాష్ట్రంగా ఉంచాలనే ఆదేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, టీబీ డాక్టర్ రవిబాబులు విస్తృంగా సేవలందిస్తున్నారు. దానిలో భాగంగా రాజ్య సభ సభ్యుడు డాక్టర్ బండి పార్థ సారథిరెడ్డి హెట్రో సంస్థల ద్వారా ప్రత్యేక కిట్లను రోగులకు పంపించారు. ఈ కిట్లను ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు సూరిండెంట్ డాక్టర్ శిరీష్కుమార్, ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్ నర్స్ జగదాంబ, సూపర్వైజర్ జగదీష్, ఆయాలు పాల్గొన్నారు.

# తీగలు లేకుండా విద్యుత్ స్తంభాలు

**-విద్యుత్ తీగల చౌర్యంపై**
**ఇరువర్గాల ఫిర్యాదు**

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 27</u>

సింగరేణి మండలం ఎర్రబోడు పంచాయతీ వడ్డెరగుంపు చెరువుకట్ట సమీపంలో విద్యుత్ స్తంబాలకు సంబందించిన విద్యుత్ తీగల చోరీకేసులో విద్యుత్ శాఖ,రైతులు పరస్పరం పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. వడ్డెరగుంపు పాఠశాల నుండి చెరువుకట్ట వరకు 20 స్థంబాలు విద్యుత్ తీగలను ఇటీవల దొంగలు ఎత్తుకెళ్లారు. వాటి విలువ సుమారు లక్ష



రూపాయలకు పైగా ఉంటుందని అంచనా, అయితే విద్యుత్ శాఖలో తాత్కాలికంగా పనిచేసే సిబ్బందే చోరీకి చేసినట్లు రైతులు అనుమానిస్తున్నారు. ఈ విషయమై ఎంపిటిసి శివరాత్రి పార్వతి, విద్యుత్ శాఖ సిబ్బందిపై పోలీస్స్టేషన్లో పిర్యాదు చేయగా చీమలపాడు ఎఇ సైతం కారేపల్లి పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసారు నెలలు దాటుతున్న విదు య్త్ తీగలు మాయమైన విషయం విద్యుత్శాఖ గమనించకపోవడం గమనార్హం. పిర్యాదులు వస్తేనే విద్యుత్ శాఖ పనిచేస్తుందా అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీనికి సంబందించిన ఎస్ఐ రామారావును వివరణ కోరగా ఇరువర్గాలు పిర్యాదు ఇచ్చిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం విచారణ జరుపుతున్నామని చెప్పారు.

## సంకల్ప సత్యాగప్రా దీక్షలో పాల్గొన్న మండల నాయకులు



<u>కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 27</u>

ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంకల్ప సత్యా గ్రహ దీక్షలో సింగరేణి మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కో ఆర్డినేటర్ షేక్ అప్సర్ ఆధ్వర్యంలో దీక్షలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో ఉన ్న ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాట్లాడటం రాహుల్ గాంధీ చేసినా నేరమా అని అన్నారు. రాహుల్ పై అనర్హత వేటు వేసిన బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. బిజెపి దుశ్చర్యను ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు హర్షానాయక్, జానీ, గుగులోతు హరిలాల్, తోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ మళ్లీ గెలవాలని తిరుమల వెళ్లిన బిఆర్ఎస్ నేత

_శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మరోసారి ఎంఎల్ఏ కావాలని మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు తిరుపతి వెళ్లి మొక్కుకున్నారు. కారేపల్లి మండల పార్టీ కారా ్యలయంలో అధ్యక్షులు ఉమాశంకర్, ప్రధానకార్యదర్శి బన్సీలాల్, కార్యకర్తలకు ప్రసాదం అందజేసారు. మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ఎంఎల్ఏ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న ఎంఎల్ఏ మరోసారి గెలుపు సాధించాలని ప్రార్థించినట్లు చెప్పారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి27, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022అక్టోబర్ నుండి వంట బిల్లులతోపాటు కోడిగుడ్ల బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన రూ.2వేల వేతనాన్ని ప్రకటించిన నాటినుండి అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజనపథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వేముల రజన్య, మండల అధ్యక్ష,కార్యదర్శులు రాణి, యాకమ్మ, రాధిక, సరిత, చంద్రకళ, సుభద్ర, జయమ్మ, అరుణ, ఉమారాణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.







# దోర్నకల్ పట్టణంలో అగ్నిప్రమాదం

దోర్నకల్, మార్చి27, ప్రభాతవార్త

షార్ట్ సర్క్యూట్ భారీ అగ్నిప్రమాదం జరిగి ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన సోమవారం దోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సుభాష్‌స్ట్రీట్‌లో చోటుచేసుకుంది. బాధితుడు చుక్క వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. తాను పట్టణంలోని 7వ వార్డులో నివాసం ఉంటున్నానని, మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేస్తున్నానని అయితే రోజులాగే ఉదయం విధులకు వెళ్లిన సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా కాలి బూడిదైందని తెలిపారు. దీంతో ఇంట్లో విలువైన సామాగ్రి, పట్టాపాసుపుస్తకాలు, ఇటీవల ఎత్తుకున్న చిట్టి పైసలు రూ.80వేలు పూర్తిగా కాలిపోయాయని విలపించాడు. ప్రమాదవశాత్తు మనషులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదన్నారు. కాగా పట్టణ కాగ్రెస్ పార్టీ మున్సిపల్ పర్యవేక్షకులు హరికృష్ణ, నాయకులు జగదీష్, పట్టణ అధ్యక్షుడు భూక్య చంద్ ప్రమాదం జరిగిన సంఘటనను పరిశీలించి వారికి అండగా ఉంటామని పెర్కొన్నారు. దోర్నకల్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ చరవాని ద్వారా మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకొని బాధ్యులకు ధైర్యం చెప్పారు. అధైర్యపడొద్దని తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామి ఇచ్చారు.



## పేట విద్యార్థి కథకు పురస్కారం



అశ్వారావుపేట టౌన్, మార్చి 27 (ప్రభాతవార్త):

ఉగాది పురస్కారాల్లో భాగంగా అశ్వారావుపేట విద్యార్థి వ్రాసిన కథకు ప్రత్యేక పురస్కారం లభించింది. గుంటూరు జిల్లాలో జరిగిన సాహితీకిరణం ఉగాది సంబురాల కార్య క్రమంలో స్థానిక బాలకథకుడు సాత్విక్ సాయి కుమారాచార్యులు వ్రాసిన అపకారకి ఉపకారం కథకు ఈ పురస్కారం లభించగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం ఛైర్మన్ పి విజయబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయసులోనే కథారచన చేయడంతో సాత్విక్‌కు ఎంతో భవిష్యత్ ఉందని, మంచి రచయితగా రాణిస్తాదని అభినందించారు.

# పరీక్ష ఫీజులను తగ్గించాలి




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి27, ప్రభాతవార్త

పెంచిన డిగ్రీ, పిజి పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో గతంలో డిగ్రీ, పిజీ కోర్సులు చేసిన విద్యార్థులకు బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉంటే వారు ఆయా సబ్జెక్టులో పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం కల్పించగా పరీక్ష రాద్దామంటే ఒక సెమిస్టర్‌కు రూ.2వేల ప్రాసెసింగ్ ఫీజు, ఒక పేపర్‌కు రూ.3వేల చొప్పున పెంచడం, ఇయర్‌వైస్ స్కీం విద్యార్థులకు ప్రాసెసింగ్ ఫీజు రూ.3వేలు కాగా ఒకేపేపర్‌కు రూ.4వేలు పెంచడంతో నిరుపేద విద్యార్థులకు చదువు అందనిద్రాక్షలా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఫీజులు వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహాద్రి, పట్టణ నాయకులు గుండ్ల రాకేష్, కదారి ప్రవీణ్, వినోద, మమత, లావణ్య, హిందు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



అశ్వారావుపేట రూరల్, మార్చి 27 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట మండలంలోని పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు పలువురు పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలుసుకున్న స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పేటలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

దోర్నకల్, మార్చి27, ప్రభాతవార్త

డిజిటల్ అకాడమి కిసాన్ పరివార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనకల్పించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ భూపాల్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పదొవతరగతి విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన కల్పించి ఉన్నత చదువులు చదివేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, విద్యార్థులకు మంచి విద్య, ఆరోగ్యంతోపాటు మంచి పోషకాహారం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో పలు పాఠశాలల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు కిసాన్‌పరివార్ సంస్థ స్కాలర్‌షిప్‌లను ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో అర్బుతరావు, కరస్పాండెంట్ అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర్‌బేగం, స్వామీజి రాజు, ఇన్సాసొసైటి మేనేజర్ తనుశ్రీ, కిసాన్‌పరివార్, సంస్థ మేనేజర్ కిరణ్, రాజ్‌కుమార్, అగ్రికల్చర్ ట్రైనీలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి రాష్ట్ర ఇంచార్జిని కలిసిన పేట నాయకులు



అశ్వారావుపేట రూరల్, మార్చి 27 (ప్రభాతవార్త):

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఖమ్మం జిల్లా వైరా విచ్చేసిన టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం ఠాక్రేను అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఠాక్రేకు పుష్పగుచ్ఛం అందజేసి కొంతసేపు మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, బత్తిన పార్థసారధి, సున్న రామకృష్ణ, పేటేటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పదొవ తరగతి పరీక్షా కిట్‌ల పంపిణీ

మహబూబాబాద్/కురవి, మార్చి27, ప్రభాతవార్త



మోక్షగుండా విశ్వేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో కురవి, నేరడ మోడల్‌స్కూల్, కస్తూర్బా పాఠశాలల విద్యార్థినిలకు పదొవతరగతి పరీక్షా సామాగ్రిని ట్రస్ట్ ఛైర్మన్ షేక్ జాని సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్, బీఆర్ఎస్ నాయకులు సందీప్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌టిలకు ఉద్యోగభద్రత కల్పించాలి

మహబూబాబాద్, మార్చి27, ప్రభాతవార్త



కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్‌లకు 12నెలల వేతనంతో కూడిన ఉద్యోగభద్రత, టైంస్కెల్ ఇవ్వాలని కోరుతూ సోమవారం రాష్ట్ర గిరిజన స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు కల్లెం వెంకటరెడ్డి, భూక్య రాంజీనాయక్, గుగులోతు చిట్టిబాబు, గుగులోతు దేవులా, బానోతు కిషన్, భూక్య మంగీలాల్, పోరిక అనిల్, బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే రాములునాయక్





వైరా, మార్చి27,(ప్రభాతవార్త): వైరా మున్సిపాల్ కమీషనర్ అనిత అధ్యక్షతన జరిగిన వైరా మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాల్లో లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఈ వైరా మున్సిపాలిటీని ఇదివరకే రూ.20కోట్ల నిధులతో అభివృద్ధి పథంలోకి తీసుకొని వచ్చామని, అంతేకాకుండా ప్రత్యేక వనరులు సృష్టించుకొని ఈ యొక్క మున్సిపాలిటీని మరింత అభివృద్ధిలోకి తీసుకు వెళుతున్నామని గుర్తు చేశారు. అంతేకాకుండా ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీస్సులతో రూ.30కోట్ల నిధులను తీసుకొని వచ్చామని, అందుకు వారికి ప్రత్యేకంగా ఈ కౌన్సిల్ సమావేశంలో ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ యొక్క రూ.30కోట్ల నిధులతో కౌన్సిలర్‌లు అభిష్టం మేరకు మున్సిపాలిటీని అభివృద్ధి చేద్దామని, రాబోయే రోజుల్లో అనేక విధాలుగా ఈ యొక్క వైరా మున్సిపాలిటీని తీర్చిదిద్దుతానని, అందుకు కావాల్సిన అన్ని సదుపాయాలు కలగజేయడానికి ముందుండి నడుస్తానని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని తెలియజేశారు. ఇప్పటికే వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పనులు, వైరా ప్రాజెక్ట్ లైటింగ్, రహదారి పనులు వైరా మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ వర్క్‌లు జరుగుతున్నాయని, ప్రత్యేక నిధులతో ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు 6వ వార్డు కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీరాజ్యం, కౌన్సిలర్‌లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్‌లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, ధనేకుల వేణు, నాగేశ్వరరావు, మహిళా కౌన్సిలర్‌లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




## అండర్ బ్రిడ్జిలో ఆగిన నీరు -రాకపోకలకు ఇబ్బందులు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 27 కొత్తగూడెం-డోర్నకల రైల్వే మార్గ మధ్యలో చర్లపల్లి వద్ద ఇటీవల రైల్వే శాఖ నిర్మించిన అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బ ందిగా మారింది. సింగరేణి మండలం మాణిక్యారం, గాదెపాడు వయా చర్లపల్లి ద్వారా బస్వాపురం గ్రామాలకు వెళ్లేందుకు బిటి రహదారి ఉంది. అయితే ఇటీవల చర్లపల్లి వద్ద రైల్వే గేటు ఉండటంతో ఆ శాఖ అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు నిల్వ ఉంది. ప్రతి నిత్యం ఈ రహదారి మార్గం ద్వారా వందలాది ద్విచక్రవాహనాలు, ట్రాలీలు, రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలంలో ఎలా ఉంటుందనేది ప్రశ్నార్ధకంగా మారింది. పల్లపు ప్రాంతంలోకి నీరు చేరుకున్న సమయంలో అవి వెళ్లే మార్గం లేక బ్రిడ్జి కింద అలాగే ఉండి పోతున్నాయి. గతంలో ఒపెన్ గేటు ఉన్నపుడు ప్రజలు ఏదో ఒక రకంగా ప్రయాణాలు కొనసాగించారు. నేడు అండర్ బ్రిడ్జి ఏర్పాటుతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. దీనికి సంబందించి రైల్వే శాఖ సరైన నిర్ణయం తీసుకుని నీరు వెళ్లే మార్గం చేపట్టకపోతే 20 గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం ఇబ్బందిగా మారుతుంది. అధికారులు వరద నీరు పూర్తిగా వెళ్లే విధంగా పనులు చేపట్టకపోతే ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు రాకపోకలు కొనసాగించటం కష్టతరం అవుతుంది. ఇప్పటికైనా రైల్వే శాఖ అధికారులు నీరు వెళ్లే విదంగా చర్యలు చేపట్టాలని స్ధానికులు కోరుతున్నారు.



# ఎస్టీఎఫ్ ప్రతిపాదనలు ఇతర వ్యక్తులు తయారు చేయడం పట్ల నిరసన

వైరా, మార్చి27,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీలోని 4,7,8,20 వార్డుల్లో ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా ఎస్టీఎఫ్ పనులు ప్రతిపాదనలు ఇతర వ్యక్తులు తయారు చేయడం పట్ల నిరసిస్తూ సోమవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఇటీవల బిఆర్ఎస్‌ను వీడిన పొంగులేటి వైపు వెళ్లిన కౌన్సిలర్‌లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ ఫణీతి ఉష, 8వ వార్డు కౌన్సిలర్ కన్నెగంటి సునీత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల హక్కులను కాళరాస్తున్నారని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వ్రాసిన అతిపెద్ద రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపరిచారని, ప్రజాప్రతినిధులను విస్మరిస్తూ నివేదికలు తయారు చేయడం మంచి పద్ధతి కాదని, ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## రూ.10వేలు ఆర్థిక సహాయం



వైరా, మార్చి27,(ప్రభాతవార్త): వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో కోతుల దాడిలో గాయపడిన రాచబండి లక్ష్మయ్యకు వైరా మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోతులు పట్టించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే దీనిపై స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి వెంకటేశ్వర్‌రావు, చావా కాంతారావు, మెదరమెట్ల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### అదనపు తరగతి గది నిర్మాణానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి హామీ



వైరా, మార్చి27,(ప్రభాతవార్త): ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి నిర్మాణానికి రూ.10లక్షలను నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్సీ స్పందనకు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, బోధన సిబ్బంది బి.వీరభద్రరావు, బాబురావు, శ్రీకాంత్, మధు, సర్వేశ్వరరావు, ఎంవి.శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీమంతాలు, చిరు ధాన్యాలపై అవగాహన



వైరా, మార్చి27,(ప్రభాతవార్త): తల్లిపాలకు మించిన ఆహారం మరొకటి లేదని, తల్లిపాలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతాయని ఏసిడిపివో ధనమ్మ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 5,6,8,11 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సెంటర్‌లో సామూహిక సీమంతం చేసి వారికి పసుపు, కుంకుమ, చీరలు అందించడం జరిగింది. అలాగే 11వ వార్డులో 1,2 సెంటర్ల టీచర్లు మైబూబి, సుజాతల ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కలిగించి ప్రతిఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆయా వార్డుల్లో సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.మాలతి, మెడికల్ ఆఫీసర్ మణిబాబు, ఏఎన్ఎం శ్రీలత, ఆశాలు, మల్లీశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, అనిత, రమాదేవి, సుజాత, ఆయాలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

### మన కంటి వెలుగు కుటుంబానికి వెలుగు దివ్వెలు



వైరా, మార్చి27,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 10వ వార్డు గండగలపాడు గ్రామం నందు జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కౌన్సిలర్ కర్నాటి నందినితో కలిసి ప్రారంభించారు. రాములునాయక్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ సదుపాయం ఉపయోగించుకొని అంధత్వ రహిత తెలంగాణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, మరికంటి శివ, జిల్లా సీనియర్ నాయకులు మచ్చా బుజ్జి, దేవస్థానం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, హనుమంతరావు, దాసరి శ్రీను, ఆశా

## చిరుధాన్యాలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 27 చిరుదాన్యాలను ఆహారంగా వినియోగించటం వల్ల పోషక విలువలు అధికంగా ఉంటాయిని, పిల్లలకు కాల్షియం, ఐరన్ లభిస్తుందని వెంకటియాతండా సర్పంచ్ బానోతు బూలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవిలు అన్నారు. సింగరేణి మండలం వెంకటియాతండా యుపిఎస్‌పాఠశాలలో అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణీలకు చిరుధాన్యాలపై అవగాహన సోమవారం కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్ధులతో పోషణ పక్వాడా ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్, సూపరవ్వైజర్లు మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని చిరుదాన్యాల సంవత్సరంగా పరిగణించినట్లు చెప్పారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని సమకూర్చే క్రమంలో ఆకుకూరలు, పండ్లు, ఉండేలా చూడాలని తెలిపారు అనంతరం పిల్లలకు హెచ్‌బి వైద్యపరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజినీ, సరిత, అంగన్వాడీ టీచర్లు జర్పల శాంతి, అన్నమ్మ, సరస్వతి, కుమారి, సుజాత, ఆశ కార్యకర్త రాధ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరుగూడెంలో 'పామాయిల్ ఫ్యాక్టరీ'

## ఫ్యాక్టరీ స్థలం చుట్టూ జరుగుతున్న ప్రహరీ నిర్మాణాలు :ఆయిల్ ఫెడ్ డిఎం బాలకృష్ణ

**సత్తుపల్లి,మార్చి 18, ప్రభాతవార్త:**

పామాయిల్ పంటల సాగుపై రైతులు సాగు చేయడానికి ప్రతి ఏటా సాగు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నారు. రైతులు ఈ పంటలు సాగు చేయడానికి ఉత్సాహంగా ముందుకు రావడంతో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలని, ఫ్యాక్టరీకి కావాల్సిన దాదాపు 40 ఎకరాల ప్రభుత్వ స్థలం విషయమై ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లడంతో అట్టి స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆయల్ ఫెడ్ సంస్థకు కేటాయించడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృషి ఫలితంగా కల్లూరుగూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీకి కేటాయించిన 40 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ఆయిల్‌పెడ్ సంస్థ స్ధాదీనం చేసుకొని అట్టి స్థలం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఇట్టి స్థలం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ డివిజనల్ మేనేజర్ , అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ ఆకుల బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ స్థలంలో నిర్మించనున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ చుట్టూ



ముందుగా ప్రహరీగోడ నిర్మాణ పనులు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలించి నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సంబంధిత ఇంజనీర్ సిద్దార్థ మరియు గుత్తేదారుకు డివిజనల్ మేనేజర్ బాలకృష్ణసూచించారు. ప్రహరీగోడ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, వారం పది రోజులలో చుట్టూ ముళ్లతీగ కూడా ఏర్పాటు చేయిస్తామని ఆయన అన్నారు. ఈ అనంతరం ప్రభాత వార్తతో మాట్లాడుతూ 2025లో రాష్ట్ర ఆయిల్ సంస్థ ఆధ్వర్యంలో ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించ తలపెట్టామని ఈ ఫ్యాక్టరీకి రావడానికి కల్లూరు ఎంట్రన్స్ నుంచి 1.3 కి. మీటర్ల దూరం 60 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ రోడ్డు అప్రోచ్‌కు అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ పర్మిషన్ తీసుకోనున్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది 9250 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేయడానికి రైతులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని వచ్చే ఏడాది మరో 10 వేల ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేయడానికిగాను నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేస్తున్నామని బాలకృష్ణ తెలిపారు. ఆయన వెంట జూనియర్ ఇంజనీర్ సిద్దార్థ తదితరులున్నారు.

# పెయింటింగ్, చిత్రకళ పట్ల విద్యార్థులకు అవగాహన

## -పాఠ్యాంశాలతో పాటు పెయింటింగ్, డ్రాయింగ్స్ అవసరం -బెటాలియన్ అసిస్టెంట్ దళాధిపతులు

**సత్తుపల్లి,మార్చి 27,ప్రభాతవార్త:**

డ్రాయింగ్ అనేది ఒక విజువల్ ఆర్ట్ అని పాఠ్యాంశాలలో పెయింటింగ్, డ్రాయింగ్‌లు అనేవి ఒక భాగమని 15వ బెటాలియన్ అసిస్టెంట్ దళాధిపతులు నాగేశ్వరరావు, నర్సింహాలు అన్నారు. సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో పెయింటింగ్, చిత్రలేఖనం పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గీసిన చిత్రాలతోపాటు తెలుగు రాష్ట్రాలలో పెయింటింగ్‌లో ఖ్యాతి గడించి కళారత్న తదితర అవార్డుల గ్రహీత ప్రముఖ చిత్ర కళాకారులు బాలకృష్ణ, సాయిశ్రీ చిత్రీకరించిన 125 పెయింటింగ్స్‌ను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఎగ్జిబిషన్ ప్రారంభం సందర్భంగా

పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నమపై ఈ కళ



మానసికంగా, శారీరకంగా ప్రత్యేక ప్రభావాన్ని చూపుతుందన్నారు. మానవులు తమ భావోద్వేగాలను చిత్రీకరించడానికి, సృజనాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్

స్కిల్స్ పెంచుకోవడానికి డ్రాయింగ్ మరియు పెయింటింగ్ ఉపయోగపడతాయని విద్యార్థులకు వివరించారు. ఇటువంటి కళలు ఉండటం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. అలాగే చరిత్రలను తెలుసుకోవడానికి పేయింటింగ్స్ ఉపయోగపడతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, సత్యనారాయణ, ఉపాధ్యాయ ులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గుర్రైన లాయర్ దంపతులను పరామర్శించిన సండ్ర

**సత్తుపల్లి,మార్చి 27,ప్రభాతవార్త:**

సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న స్థానిక అడ్వకేట్ తేళ్లూరి ఆదియ్య అలియాస్ ఆడమ్స్ దంపతులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చి లారీ ఢీ కొన్న సంఘటన పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు వద్ద సోమవారం జరిగింది. సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట వైపు ద్విచక్రవాహనంపై అడ్వకేట్ ఆడమ్స్ ఆయన సతీమణి వెళ్తుండగా వెనుకనుంచి వచ్చిన లారీ పట్టణంలోని కాకర్లపల్లి సమీపంలోకి రాగానే వెనుక నుంచి ఢీ కొట్టంది. దీంతో లాయర్ దంపతులకు స్వల్ప



గాయాలైయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లాయర్ ఆడమ్స్ దంపతులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సండ్రతో పాటు సత్తుపల్లి ఇండియన్ గ్యాస్ డీలర్ వందనపు సత్యనారాయణ, కౌన్సిలర్ తడికమళ్ల ప్రకాష్‌రావు తదితరులున్నారు.

## పదొవ తరగతి పరీక్షా కిట్‌ల పంపిణీ

**మహబూబాబాద్/కురవి, ప్రభాతవార్త**

మోక్షగుండా విశ్వేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో కురవి, నేరడ మోడల్‌స్కూల్, కస్తూర్బా పాఠశాలల విద్యార్థినిలకు పదొవతరగతి పరీక్షా సామాగ్రిని ట్రస్ట్ చైర్మన్ షేక్ జాని సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్, బీఆర్ఎస్ నాయకులు సందీప్‌లతో కలసి పంపిణీ చేశారు.




## ఉత్తమ సర్పంచ్, ఈవోకు సన్మానం



**తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త**

జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైన తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఈఓ వై. సువర్ణ ఉమలను ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీమ్ సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పంచాయితీ అవార్డు క్రింద తల్లాడ పంచాయితీని ఎంపిక చేయడం అభినందనీయం అని, తల్లాడ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఎండి. ముస్తఫా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మికి నివాళులర్పించిన ఎంపిపి



**తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త**

తల్లాడకు చెందిన పెరిక భూలక్ష్మి ఇటీవల మృతిచెందగా ఆమె చిత్రపటానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి నివాళులర్పించారు. ఇటీవల భూలక్ష్మి మృతిచెందగా సోమవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు, సర్పంచ్‌లు శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ కిరణ్, బీఆర్ఎస్ జోన్ కమిటీ చైర్మన్లు దిరిశాల దాసూరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు ఆదూరి వెంకటేశ్వర్లు, గుండ్ల వెంకటేశ్వర్లు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, సంగసాని శ్రీను, జీవిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా తల్లాడ పంచాయతీ కాంప్లెక్స్ వేలం



**తల్లాడ, మార్చి 27, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీలోని షాపింగ్ కాంప్లెక్స్ వేలం ప్రశాంతంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి పాల్గొనగా వేలంను వై. సువర్ణ ఉమ నిర్వహించారు. స్వల్ప ఆరోపణల మినహా పంచాయితీ ఆదాయానికి కొంత మేరా వేలం ద్వారా ఆదాయం పెరిగింది. నిబంధనల ప్రకారం ఒంటి గంట వరకే డిపాజిట్ చెల్లించి రెండు గంటలకు వేలంలో పాల్గొనాలని షరతులు విధించగా ఒకరిద్దరు ఆలస్యంగా రావడంతో కొందరు అభ్యంతరం తెలపగా ఎండిఓ, ఎంపిఓ పర్యవేక్షణలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమ మాట్లాడుతూ పంచాయితీ నిబంధనల మేరకు కాంప్లెక్స్‌లో నిబంధనల మేరకు వ్యాపారాలు నిర్వహించుకోవాలని, ప్రతి నెలా ఐదవ తేదీలోగా కిరాయి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:*
కంటి వెలుగు శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. నేలకొండపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో సోమవారం పైనంపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వజ్జ రమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి పైసా ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం కంటి పరీక్షలు చేయిస్తోందని ఆమె చెప్పారు. అవసరమైన వారందరికి కళ్ళజోళ్ళు, మందులు, ఆపరేషన్‌లు ఉచితంగా చేయిస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ



కార్యక్రమంలో నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, పైనంపలి ్ల పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, పైనంపలి ్ల గ్రామ సర్పంచ్ కోంద్రు విజయలక్ష్మీ, ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, కంటి



వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పైనంపలి ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాదు, హెచ్‌ఇవో వీరన్న, వైద్య సిబ్బంది తిరుపతమ్మ, నాగమణి, స్వాతి, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: భగత్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:*
పేద ప్రజల అభ్యున్నతి.. సంబంధ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ , రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం అనుముల మండలం రామడుగు గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలువుతున్నాయని రైతు బంధు,



రైతు భీమా, అసరా ఫించన్లు, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్లు, దళిత బంధు లాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు రాష్ట్ర సంవత్సరానికి 10వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందన్నారు. బీజేపీ మత రాజకీయాలను చేయడంతో పాటు కులాల మధ్య కొట్లాటలు, కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ వెనుకబడడానికి జానారెడ్డి కారణమని, ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లోకి వచ్చి ప్రజల సాధక బాధకాలు విన్న దాఖలాలు లేవన్నారు.



ఏడాదిన్నరలో 1000 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని మళ్లీ ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్ తెలిపారు. దళితున్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, గిరిజన బిడ్డను ట్రైకార్ చైర్మన్‌గా నియమించిన ఘణత బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. అనంతరం అనుముల మండలం అన్నారం, చింతగూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు బీఆర్‌ఎస్ చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా మహిళా కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, ఏడుకొండలు, సర్పంచ్‌లు మజ్జిగ వెంకటేశ్వర్‌రెడ్డి, చెదురుబెల్లి రాములు, మాలే ధర్మారెడ్డి, పాశం రవీందర్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న, నారాయణరెడ్డి, చెరుపల్లి ముత్యాలు, దొరేపల్లి వెంకన్న, విజయ్, శ్రీను, నాగరాజు,



శ్రీనివాస్‌గౌడ్, రాంబాబు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, ఉర్లగొండ వెంకటయ్య, కొండా రమేష్, కటికటం శ్రీనివాస్‌రెడ్డి, కాట్నం నాగరాజు, బర్పటి శ్రీను, జానకిరాములు, రామలింగయ్య, వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి, యాదగిరిగౌడ్, ఎల్లయ్య, తిరుమల్, నర్సిరెడ్డి, నరేందర్, నర్సిరెడ్డి, కరీం, మదార్, సైదాచారి, శేఖర్, మారయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

*వేముపల్లి, మార్చి 27 ప్రభాతవార్త*
పోషకాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇటిక్యాల2 అంగన్వాడీ కేంద్రం టీచర్ నక్క సుభద్ర అన్నారు. సోమవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఇటిక్యాల2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, పప్పుధాన్యాలు, వేరేశనగలు, నువ్వులు తదితర వాటిని ఆహారంలో తీసుకొని రోగాల నుంచి కాపాడుకోవాలని ఆమె అన్నారు. జంక్ ఫుడ్స్ పిజ్జా, బర్గర్, నూడిల్స్‌కి దూరంగా ఉండాలని, మాంసాహారం తగ్గించి మంచి పోషక విలువలు గల చిరుధాన్యాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని ఆమె కోరారు. మహిళలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు.



కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది ఈసం విమలపద్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది

*మాతవకల్, మార్చి 27, ప్రభాతవార్త:*
కంటి వెలుగుతో పేదల జీవితాలలో వెలుగు నింపుతుందని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద నేమిలా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ మరాటి రామస్వామి, ఎంపీటీసీ సుర్కంటి జానమ్మ, ఉపసర్పంచ్ మధు, ఎంపీడీఓ ఇందిరా మండల వైద్యాధికారి కేసర ఆశ్రితరెడ్డి, కరుణాసాగర్, బిందు తారమ్మ, లక్ష్మమ్మ, ఉమారాణి, కార్యదర్శి వినోద, బీఆర్‌ఎస్ నాయకులు యాస ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, శ్రీను, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



*తిరుమలాయపాలెం, మార్చి 27 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు కంటిచూపు లేక ఎంతోమంది ఇబ్బందులు పడడం, ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకునే స్థోమత లేక నిరుపేదలు బాధపడుతున్నారనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉచిత కంటి శిబిరాలను నిర్వహిస్తూ వారికి కావాల్సిన కంటి అద్దాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీను, సర్పంచ్ బండ్ల విజయ సురేష్, ఎంపీటీసీ పుష్పలత, డాక్టర్ రామారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్, వార్డు మెంబర్లు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



*మునగాల, మార్చి 27 ప్రభాతవార్త*
మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నేడు జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం తాడ్వాయి గ్రామంలో సభ ప్రాంగణాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ఇంచార్జి మెట్టు శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లొడంగి సంజీవ్, ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ యాదగిరి, సింగిల్‌విండో డైరెక్టర్ గట్టు ఉపేందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిర సైదులు, కార్యదర్శి కోలా ఆంజనేయులు, యూత్ కమిటీ అధ్యక్షుడు కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ

*మునగాల, మార్చి 27 ప్రభాతవార్త*
మండల కేంద్రానికి చెందిన నల్లపాటి పాండురంగారావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందజేసిన పరీక్ష మెటీరియల్‌ను ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ అందజేశారు. విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత ్వం అమలు చేస ్తున్న సంక్షేమ పథకాలతో పాటు దాతలు కూడా తమ యొక్క సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. సహాయం అందజేస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది ముందుకు రావాలన్నారు. దాత గ్రంథాలయ చైర్మన్ నల్లపాటి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేస్తానని తెలిపారు. కెజిబివి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బరాఖత్‌గూడెం, కలకోవ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లోని 180 మంది విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేశారు.

# ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు

**- సంస్థ చైర్మన్, ఎండీతో కలిసి లహరి ఏసీ స్లీపర్ బస్సులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి**



**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:**

ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యాధునిక హంగులతో కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన లహరి ఏసీ స్లీపర్ బస్సులను సోమవారం హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎండీ, వీసీ సజ్జనార్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ అత్యాధునిక హంగులతో కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామన్నారు. ఇటీవల 756 సూపర్ లగ్జరీ బస్సులను కొనుగోలు చేసిందని, వాటికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సజ్జనార్‌లు మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం 630 సూపర్ లగ్జరీ బస్సులను 130 డీలక్స్ బస్సులను ఇప్పటికే అందుబాటులోకి తీసుకు వచ్చామని అన్నారు. త్వరలోనే మరో 100 ఏసీ స్లీపర్ బస్సులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ వి. రవీందర్, జాయింట్ డైరెక్టర్ సంగ్రామ్ సింగ్, జి. పాటిల్, ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ పంకజ, డీసీపీ సాయి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, పురుషోత్తం, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన ప్రసాద్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్ పాల్గొన్నారు.



# సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో వితరణ

**చర్ల ప్రభాతవార్త:**

సివిక్ యాక్షన్ ప్రొగ్రాంలో భాగంగా చర్ల మండల పరిధిలోని లక్ష్మీ కాలనీ గ్రామస్తులకు 150 మందికి ప్లేట్స్ గ్లాసులు పంపిణీ చేసారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల కోసం సిఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్, అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ యాదివ్, సిఐ అశోక్, ఎస్ఐలు వెంకటప్పయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ మ్యూటేషన్లపై చర్యలు చేపట్టి పరిష్కరించాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, మార్చి 27 ప్రభాతవార్త:**

తహశీల్దార్లు పెండింగ్ మ్యూటేషన్లపై వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో మ్యూటేషన్ల, డొంకల రక్షణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ మ్యూటేషన్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి పెండింగ్ లావాదేవీకి కేటగిరీ వారీగా కారణాలతో నివేదిక సమర్పించాలని, డొంకల ఆక్రమణల తొలగింపుపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణీకరణ, అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఆక్రమణల విషయంలో అలసత్వం వహిస్తే భవిష్యత్‌లో తొలగింపుకు సమస్యలు వస్తాయని, డొంకల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం సాగునీరు, విద్యుత్‌కు ఎటువంటి కొరత లేనందున గతంలో ఖాళీగా ఉన్న భూములన్నీ సాగుభూములుగా మారాయని, డొంకల ఆక్రమణలతో కొందరు రైతులకు పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు కలుగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం సమయం ఎంతో కీలకమని, పంటలు ఉన్నచోట కోతలు కాగానే, ఆక్రమణల తొలగింపు చేసి, రోడ్ల ఏర్పాట్లు చేసి, వాడుకలోకి తేవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికా గుప్తా, ఆర్డీవోలు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ అనర్హత వేటుపై దద్దరిల్లిన పార్లమెట్

**- కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ నల్లచొక్కాలు ధరించిన విపక్షాలు**




**ఖమ్మం, ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మల్లిఖార్జున ఖర్గేలు, బాలు, కేశవరావు, నగేష్ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ, అదానీ వ్యవహారంపై జేపీసీ నియమించాలని ప్రతిపక్షాలు పట్టుపట్టడంతో పార్లమెంట్ దద్దరిల్లింది. విపక్షాలు నల్లచొక్కాలు, కండువాలు ధరించి నిరసనకు దిగడంతో ఉభయ సభలు ప్రారంభమైన నిమిషంలోనే అధికార పక్షం గత్యంతరం లేక వాయిదా వేయాల్సి వచ్చింది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, ఎస్సీ, డీఎండీకే తదితర పక్షాల సభ్యులు కేంద్ర ప్రభుత్వం, బీజేపీ, ప్రధాని మోడీ నియంతృత్వ విధానాలను ఎండగడుతూ పార్లమెంట్ నుంచి పెద్దపెట్టున నినాదాలు చేస్తూ విజయ్ చౌక్ వరకు మార్చ్ జరిపారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద సత్యమేవ జయతే అనే బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గే, కేశవరావు, నామ నాగేశ్వరరావు ప్రభాకర్‌రెడ్డి, బాలులు మాట్లాడుతూ.. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు. ఈ ఆందోళనలో జైరాం రమేష్, జోగినపల్లి సంతోష్ కుమార్, దీవకొండ దామోదర్‌రావు, పి. రాములు, బడుగుల లింగయ్య యాదవ్, మన్నె శ్రీనివాసరెడ్డి, పసునూరి దయాకర్, బోరకుంట్ల వెంకటేష్ తదితర ఎంపీలు ఆందోళనలో పాల్గొన్నారు.



# టీఎస్ ఐపాస్ ద్వారా 13 దరఖాస్తులను ఆమోదించాం

**- జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:**



టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన 15 ధరఖాస్తుల్లో 13 ధరఖాస్తులను ఆమోదించినట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 21.12.2022 నుంచి 25.3.2023 వరకు పరిశ్రమలు ఏర్పాటుకు 15 ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. విద్యుత్ శాఖ అనుమతి కోసం ఒకటి, ఫ్యాక్టరీస్ శాఖ ఒక ధరఖాస్తు తిరస్కరించినట్లు చెప్పారు. తిరస్కరించిన ధరఖాస్తు దారులకు కారణాలను తెలియజేసి తిరిగి మళ్లీ ధరఖాసునత చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 8 యూనిట్లు ఏర్పాటుకు 15 ధరఖాస్తులు వచ్చాయని, అనుమతులు మంజూరు చేసిన యూనిట్లు విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుందని చెప్పారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు వల్ల 74 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. టీఎస్ప్ ద్వారా 29 మందిఎస్టీలకు 11.47 కోట్లు, ఎస్సీపీ ద్వారా ఇద్దరికి రూ.8.30 లక్షలు సబ్సిడీ మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మన జిల్లాలో పరిశ్రమలు ఏరానరపటుకు మంచి వనరులున్నాయని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు ఆసక్తి ఉన్న యువత అవగాహన కార్యక్రమాలు నిర్వహిచాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ పరిశ్రమల శాఖ నుంచి సీతారాం, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ పవన్‌కుమార్, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, ఎల్‌డీఎం రామిరెడ్డి, ఆర్టీవో వేణు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావులు పాల్గొన్నారు.

# భద్రాచలం 141 సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండర్‌కి ప్రేసిడెన్షియల్ అవార్డు

**భద్రాచలం ప్రభాతవార్త:**



భద్రాచలం 141 సిఆర్పిఎఫ్ డిప్యూటి కమాండర్‌గా పనిచేస్తున్న ఎస్.సింగరవేల్ ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి ప్రెసిడెన్షియల్ అవార్డు రాగా దానిని సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్పూర్ పరిధిలోని చరణ్‌పూర్ వద్ద సోమవారం సిఆర్పిఎఫ్ డిజి డాక్టర్ సంజయ్ లాల్ థామస్ అందజేశారు. దీంతో భద్రాచలంలోని 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ దార్‌తోపాటు పలువురు సహచర అధికారుల సిబ్బంది అవార్డు పొందిన డిప్యూటి కమాండర్ సింగర్‌వేల్‌నీ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.